ఆదివారం

ప్రజాశక్తి

ఏప్రిల్ 3, 2005

Entered

కథా నిలయం

శ్రీకాకుళం

అందమైన చేతిపని

లేసు అల్లిక

హ్యాపీ బర్త్‌డే

3.4.2005నుంచి
9.4.2005వరకు

తాజ్‌విన్
2సం॥, 3.4.2003
రిజ్వానబేగం-ఉస్మాన్‌వలి
సుంకిశాల-నల్లగొండ



నవీన్‌చంద్
5సం॥, 3.4.2000
అపర్ణ-లింగరాజు
నరసరావు పేట-గుంటూరు

శ్రావణిరెడ్డి
7సం॥, 3.4.1998
శోభ-సత్యనారాయణరెడ్డి
విద్యానగర్-హుజూరాబాద్

శివకుమార్
3సం॥, 4.4.2002
శోభారాణి-నర్సింహులు
శంకర్‌పల్లి-రంగారెడ్డి

లక్ష్మీమాధవి
2సం॥, 4.4.2003
జ్యోతి-రవికిరణ్
విజయవాడ-కృష్ణా

కుసుమ
2సం॥, 4.4.2003
నాగమల్లీశ్వరి-బాపయ్య
పెదవడ్లపూడి-గుంటూరు

విక్రం
5సం॥, 5.4.2000
నాగేశ్వరి-రామమద్దిలేటి
పాణ్యం-కర్నూలు

భారతి
6సం॥, 9.4.1999
పద్మావతి-వేణుగోపాలరావు
నర్సరావు పేట-గుంటూరు

ఆనంద్‌పాల్
4సం॥, 9.4.2001
అనిల్‌కుమార్
నందమూరు-కృష్ణా

లిఖిత
8సం॥, 9.4.1997
సుజాత-నాగ వరప్రసాద్
మైత్రీపురం-హైదరాబాద్

సాయికీర్తి
6సం॥, 1999
కృష్ణదాస్

లతిక్‌పాషా
నమిత-సయ్యద్ అరీఫ్
కాప్రా-హైదరాబాద్

ఇతిహాస్
8సం॥,1997
యమున-శ్రీనువాసరావు
ఎర్రుపాలెం

అనురాజ్
దీపిక-రవీందర్
రాంనగర్-హైదరాబాద్

సుప్రియ
4సం॥,2001
లక్ష్మి-రవి
అనంతపురం

సుమంత్(చిన్ను)
5సం॥,2000
పద్మ-వీరారెడ్డి
నల్లగొండ

అనిత-సుందరయ్యతేజ
హరికృష్ణవేణి-కోటిరాములు
గజపతినగరం-విజయనగరం

లిఖిత
ప్రసూన-వింద్యకుమార్
గజపతినగరం-విజయనగరం



అవినాష్
కనకమహాలక్ష్మి-తిరుపతిరావు
పురిటి పెంట
గజపతినగరం



రీడర్స్ మెయిల్

టు
ది ఎడిటర్, ప్రజాశక్తి
ఆదివారం అనుబంధం



డెభై నాలుగేళ్ళు

20వ తేది కవరుస్టోరీ "సినిమాకు మాటలొచ్చి డెభైనాలుగేళ్ళు" ఆసక్తిగా చదివాము. మొదటి టాకీ చిత్రం (1931 మార్చి 14) అలం అరా ఈతరం ప్రేక్షకులు చూడటానికి వీలుగా నేషనల్ ఫిలిం డెవలెప్‌మెంట్ కార్పొరేషన్, దూరదర్శన్ సంస్థలు పూనుకోవాలి. ఫౌండింగ్ ఫాదర్స్ ఆఫ్ న్యూ సినిమా ఇన్ ఇండియాగా పేరు పొందిన ఆర్ట్ ఫిలిం త్రిమూర్తులు సత్యజిత్‌రే, రిత్విక్ ఘటక్, మృణాళ్‌సేన్‌లు. ఆనాటి దర్శకుల వాస్తవ చిత్రీకరణ, ఆలోచనా పద్ధతులు ఈనాటి నవతరం దర్శకులు అలవర్చుకోవలసిన అవసరం ఎంతైనా వుంది.

భీమల్‌రాయ్, రాజ్‌కపూర్, గిరీష్ కాసరవెల్లి, ఆదూర్ గోపాలకృష్ణ, శ్యామ్ బెనగళ్, గోవింద నిహలనీ, మన తెలుగులో సి.పుల్లయ్య ఆదుర్తి సుబ్బారావు, భారతీరాజా, సంగీతం శ్రీనివాసరావు, భానుమతి, విజయనిర్మల, బాలచందర్ (తమిళం) సామాజిక సమస్యల దృశ్యాలు, పరిష్కారాలు ఎన్నో తమ చిత్రాలలో చూపించి శక్తివంతమైన 'సినిమా' కు గొప్ప ఉన్నతిని కల్పించారు! ఇంకా ఎందరో రచయితలు, రచయిత్రులు సాంకేతిక నిపుణులు, నిర్మాతలు, దర్శకులు ఆనాడు గొప్ప కళా ఖండాల (మరపురాని సినిమా) సృష్టికి కృషి చేశారు.

కానీ ఈనాటి సినిమా పరిశ్రమ ధోరణి ఎటు వెళ్తున్నది అర్థంకాని పరిస్థితిలో వుంది. చిత్రాలలో చాలా శాతం వాస్తవికత కనిపించడం లేదు. ఇలా ఎంతకాలం?

జె.సుధాకరరావు, ఆర్టిస్ట్

కవర్‌స్టోరీ

శ్రీయువరంజని కళావేదిక, కాకినాడ.

సినిమాను తక్కువగా అంచనా వేయకండీ! అంటూ సినిమావాళ్లు ఏదో ఒకనాడు మానవజాతికి శాసనకర్తలవుతారు! అని ప్రఖ్యాత ఆంగ్లనాటకరచయిత విమర్శకు నోబెల్ బహుమతి గ్రహీత బెర్నాడ్‌షా అన్నమాటలు ఈ సంచికకే హైలైట్! అనకతప్పదు.

ఇక ఈ సంచికలో వచ్చిన మిగతా విషయాలు పెద్దమనుషులు, కార్టూన్ కదంబం. మిగతా విషయాలన్నీ ఒకదానికొకటి వైభవంగా వుండటంతో పాటు ఆలోచింపజేసాయి.

సిరిపురపురామకోటేశ్వరరావు,
ఎనికేపాడు (విజయవాడరూరల్)

"బంగారు కొండ"

డా॥ కె.ఎల్.వి. ప్రసాద్ కథ "బంగారు కొండ" చాలా బాగుంది.

ఆరోగ్యం శీర్షిక ఉమాజ్యోతి గారి "హిస్టీరియా" వ్యాసం విజ్ఞానదాయకంగా ఉంది.

బేరి.మధుసూధన్,సునీత,
కర్నూలుజిల్లా.

"పితృదేవోభవ"

పితృదేవోభవ" కథ నా హృదయాన్ని కదిలించింది. మొక్కవోని ఆమె ఆత్మవిశ్వాసం నవతరం యువతకు ఆదర్శనీయం. అదే విధంగా "బంగారుకొండ" కథ ఆధునిక మధ్యతరగతి జీవితానికి అద్దం పట్టే విధంగా ఉంది. భార్యను అంత ప్రేమగా చూసుకునే విధంగా వినోద్ క్యారెక్టరైజేషన్ బావున్నది.

పోట్లపల్లి మహేశ్‌బాబు, కొల్లాపూర్
మహబూబ్‌నగర్ (జిల్లా)

రియల్ స్టోరి

రియల్‌స్టోరీ వికలాంగులకు ఎంతో స్ఫూర్తిదాయకం, విజయలక్ష్మికి కాళ్లులేకపోయినా ఆమె పట్టుదలతో చదివి పదిమందికి చదువు నేర్పుతుంది. విజయలక్ష్మి తండ్రి రామరెడ్డిని పితృదేవోభవ అని సంభోదించడం అతని కీర్తికి నిదర్శనం. ఆడపిల్లలు పుడితేనే భారమనుకొనే తండ్రులు సిగ్గుపడేటట్లు రామిరెడ్డి తనకెదురయ్యే అనేక కష్టాలు భరించి ఆమెను ప్రయోజకురాలిని చేశారు. నిజంగా అలాంటి తండ్రికి ధన్యవాదాలు. రియల్‌స్టోరీ కళ్ళు చెమర్చింది. కృషి, పట్టుదలతో విజయాన్ని పొందిన విజయలక్ష్మి కృషి, ఆదర్శవంతం, శ్లాఘనీయం స్ఫూర్తి దాయకంగా ఉంది. కూతురు పట్టుదలకు తన తోడ్పాటు ఇచ్చిన తండ్రి 'పితృదేవోభవ' అని నిరూపించారు.

హిస్టీరియా గురించి విషయాలు, టూరిస్ట్‌గైడ్ బాగున్నాయి.

ఎస్.కె. జహంగీర్, నెల్లూరు జిల్లా.

ఆదర్శకుటుంబం

మార్చి 13వ తేది రియల్ స్టోరిలో ప్రచురించబడిన ప్రత్యక్షదైవాలు అనే వ్యాసం నేటి సమాజానికి ఆదర్శవంతంగా నిలిచాయి. ఈ రోజుల్లో కన్న బిడ్డలనే సరిగ్గా చూసుకోనివారు ఎంతోమంది వున్నారు. తేరగావస్తె తిందామనే రోజుల్లో వారికి ఇద్దరు పిల్లలు ఉండగా అనాధ పిల్లల్ని చేరదీయడం చేరదీసి వారిని సొంత బిడ్డలతో సమానంగా చూసుకోవడం వారి మాతృత్వాన్ని మెచ్చుకోవాలి. వీరికి ఎలాంటి ఆస్తులు లేకపోయినప్పటికి వారిద్దరిని పెంచుకోవడం గర్వకారణం. ఈలాంటి కుటుంబాలు సమాజంలో ఉంటే అనాధలనే వారు ఉండరు. ఈ కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఎంతో కొంత ఆర్థిక సహాయం అందించాలని కోరుతున్నాను.

సోమన్న, పాలకుర్తి, వరంగల్‌జిల్లా

ఆటాడుకుందాం

పోట్లాడుకుందాం అంటే బాగోదుగానీ...

ఆటాడుకుందాం అంటే ఎందుకుబాగోదు చెప్పండి.

కొందరికి పోట్లాడుకోవడం అంటే భలే ఇష్టం. ఇంకొందరికి పోట్లాడుకుంటుంటే చూడ్డం ఇంకా ఇష్టమనుకుంటా మరి!

గతంలో బానిసలుగా ఉన్నవాళ్లలో మల్లయోధుల్లాంటి వారితో అలాంటి పోట్లాట పెట్టేసి రక్తంకారుకుంటూ వాళ్ళు చస్తుంటే అది చూస్తూ ఆ రాజులు, మహారాజులు తెగ ఆనందించేశారుట!

ఇప్పటికీ అలాంటి మహానుభావులు రాజ్యాలు, ప్రపంచరాజ్యాలూ ఏలుతున్నారు. పోటీలూ-పోట్లాటలు పెడుతూనే ఉన్నారు!

కాపోతే...గత ఈ పైశాచికానందలహరులు మల్లయోధులను పోషించి, చేతిలో ఆయుధాలు పెట్టేవారు. ఇప్పటి మారాజులు పోట్లాటపెట్టి, కొట్టుకోను కత్తీ డాలు బల్లెం బరిశె మందుగుండు పేలుడుసామాగ్రి, ఎఫ్-16 అను యుద్ధవిమానంబులను తమ వద్దే కొనుక్కొవమంటున్నారు.

ఎవడికోసమో పోట్లాడుకోడం ఏంటని మన యాదన్నంటే...పక్కింటి యాకూబ్ మన ఆనందం కోసం ఆటాడుకుందాం అన్నాడనుకోండి. వినేవాళ్ళకు, చూసేవాళ్ళకెంత ముచ్చటగా ఉంటుంది చెప్పండి.

మాటామంతీ పెరిగితే, ఆటా పాటా సాగుతాయికదా!

బాంబుల కంటే బంతులు అమ్మితే బాగుండు.

బాకులూ బల్లేల కంటే బ్యాట్‌లు

కొనుక్కోవడం మేలు.

★

ఈ సంచికలో . . .

కార్టూన్ కదంబం... . . . 4

కవర్ స్టోరీ . . . 6

బాలల కథ . . . 11

బాలనేస్తాలు . . . 12

జీవనశైలి . . . 16

ఓరా . . . 17

ఆరోగ్యం . . . 18

పుస్తక పరిచయం . . . 21

న్యాయసలహాలు . . . 24

ఇంకా...

రాఖీ కట్టినంతనే...?!

కథ ... 9, 10



వైద్యుడే... దేవుడు

రియల్ స్టోరీ ... 14, 15

'చైనా అభివృద్ధి ఆశ్చర్యపరిచింది'

టూరిస్ట్‌గైడ్ . . . 21



'ఆపరేషన్ ఫ్లాష్' నాటకం

కళాసాహితి . . . 22, 23

K.V.R. B.Com., B.L., (Director)

SPEAK ENGLISH FLUENTLY

తెలుగు తెలిస్తే చాలు...

మీరు ఇంట్లోనే ఉండి సులభంగా ఇంగ్లీష్ నేర్చుకోండి!

6 లక్షలమందికి పైగా నేర్చుకున్న ఇంగ్లీష్ కోర్సు మరి మీరూ...

స్టూడెంట్ అభిప్రాయం

నేను డిగ్రీ వరకూ చదివాను. అయినా ఇంగ్లీష్ ఫ్లూయెంట్‌గా మాట్లాడలేకపోయేవాడిని. నాకు ఒక మిత్రుని సలహా లభించి కె.వి.ఆర్. ఇంగ్లీష్ కోర్స్ తెప్పించి చదివాను. కేవలం ఒక్క నెలరోజుల్లోనే చక్కగా ఇంగ్లీష్ మాట్లాడగలుగుతున్నాను.

– జె.వి.రావు, విజయవాడ.

ఈ కోర్స్‌తో 25 గిఫ్ట్ పుస్తకాలు ఉచితం!

1. హిందీ స్పీకింగ్ కోర్సు 2. తమిళ్ స్పీకింగ్ కోర్సు 3. కన్నడ స్పీకింగ్ కోర్సు 4. మలయాళం స్పీకింగ్ కోర్సు... ఇలా 12 భారతీయ భాషలు (12 ఇన్ 1 పోకెట్ సైజులో) 1. ఇంగ్లీష్ డిక్షనరీ 2. వర్డ్ పవర్ 3. లెటర్ రైటింగ్ ప్రాక్టీస్ 4. వెర్బ్స్ డిక్షనరీ 5. సినానిమ్ & యాంటోనిమ్స్ డిక్షనరీ. (5 ఇన్ 1 పోకెట్ సైజులో) 1. ఈజీ మనీ ఎర్నింగ్ కోర్సు. 2. సీక్రెట్ మ్యాజిక్ కోర్సు. 3. జెంట్స్ స్మార్ట్‌నెస్ కోర్సు. 4. బ్యూటీ ట్రీట్‌మెంట్ కోర్సు. 5. సక్సెస్‌ఫుల్ ఎగ్జామినేషన్ కోర్సు. 6. యోగా కోర్సు. 7. పా 'మిస్టరీ' కోర్సు. 8. కిచెన్ ట్రీట్‌మెంట్ కోర్సు. (8 ఇన్ 1 పోకెట్ సైజులో) గిఫ్ట్ పుస్తకాలు సైజు 9 cm X 11 cm లోనూ, కోర్సు మెటీరియల్ సైజు 18cm x 24cm లోనూ ఉంటాయి. *ఈ ఇంగ్లీష్ కోర్స్ తర్వాత మరో నాలుగు నెలల కోర్సు కూడా ఉంది. ఈ కోర్సులు అతి తక్కువ నియమిత నామమాత్రపు ఫీజుతో పంపుతాము. మీరు కావాలనుకుంటే పొందవచ్చు. తప్పకుండా తీసుకోవాలన్న ఎలాంటి నిబంధన లేదు.

6 లక్షలమందికి పైగా నేర్చుకున్న ఇంగ్లీష్ కోర్సు

నెల్లూరులో ఒక్కరోజులో స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించి రికార్డ్ సృష్టించిన ప్రోగ్రామ్‌లో కె.వి.ఆర్. ఇలాగే హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి, తిరుపతి, ఒంగోలు, కడప, ఏలూరు, చిత్తూరు, నల్గొండ, కర్నూలు తదితర పట్టణాల్లో కూడా నిర్వహించి రికార్డ్ సృష్టించారు.

ప్రక్కనవున్న కూపన్ పంపండి లేదా ఇంకా ఈజీ:

CHENNAI:
044-55519114.
0-9383302010.
0-9282107404.

చెన్నై ఫోన్ నెంబరుకు చేసినా తెలుగులోనే మాట్లాడతారు. యస్.టి.డి. చార్జీలు ఇప్పుడు నామమాత్రమే కనుక చెన్నైకి ఫోన్ చేసి కూడా మీ పూర్తి పేరు, ఇంటి నెం, ఊరి పేరు, పిన్‌కోడ్‌లతో వివరంగా మీ అడ్రసు తెలియజేసి కోర్సు పొందవచ్చును. పై నెంబర్లలో ఏ ఫోన్‌కు అయిన మీ అడ్రస్ చెప్పండి. కోర్స్ వి.పి.పి.లో పొందండి. ఇంకా ఆలస్యం ఎందుకు..... వెంటనే రింగ్ చేయండి.

ఈ కూపన్ పూర్తి చేసి వెంటనే పంపండి.

SINCE 1990

KVR INSTITUTE
AWARD WINNER

ఉచితం! రూ.100/-లు విలువచేసే 'మెమరీ ఇంప్రూవ్‌మెంట్ కోర్సు' (సింపుల్ ఇంగ్లీష్‌లో)

3249

No.76 (S), Habibullah Road, T.Nagar, Chennai - 17.

నాకు ఒక నెల కె.వి.ఆర్. ఇంగ్లీష్‌కోర్స్, అడిషనల్ బుక్స్, కోర్స్‌కు ఉపయోగపడే పేపర్ చార్ట్స్, 25 గిఫ్ట్‌పుస్తకాలు, 'కష్టమైన ఇంగ్లీషు - సులభమైన కిటుకులు' పాకెట్ సైజు పుస్తకం మరియు ఉచితంగా రూ.100/- లు విలువచేసే 'మెమరీ ఇంప్రూవ్‌మెంట్ కోర్సు' (సింపుల్ ఇంగ్లీష్‌లో) ఇవన్నీ మొత్తం కలిపి వి.పి.పి.లో పంపండి. పోస్ట్‌మేన్‌కు మొత్తం రూ.441/-లు పైకం చెల్లించి పాకెట్ తీసుకుంటాను.

Name: ....

Address: ....

....

.... Pin Code: [ ]

* SERVICE TAX INCLUDED

ప్రత్యక్ష శిక్షణ కేంద్రాలు: ● **HYDERABAD: Dilsukhnagar.** Setwin Building, Opp: Venkatadri Theatre, **Ph:** 24141919, Cell:9848544519. **Ameerpet.** Dhanunjaya Chambers, Near: Saradhi Studio, Yousufguda Main Road, Ph: 30913546. **Uppal.** Above Bajaj Show Room, Jetta Mallaiah Complex, Ph: 27202461. ● **SECUNDERABAD:** # **110,** College of Technology & Engineering Building, Opp: Hotel Abhiruchi, Paradise Circle, S.D.Road, Ph:55310532, Cell:98492 35031. ● **NELLORE:** D.No.17/704, Chakali Veedhi, V.R.College Centre. Ph:2342347. ● **CHITTOOR:** II Floor, M.B.R.Complex, D.I.Road, Ph: 229821. Cell: 9440078539. ● **NALGONDA:** Opp: Kanakadurga Temple, RAMAGIRI. Cell: 9440828540. ●**HANMAKONDA:** 2nd Floor, Beside: C.P. Reddy Complex, Main Road, Chowrasta. Ph: 2571905, Cell: 9849499920. ● **ANANTAPUR:** Opp: Srinivasa Tutorial, Near: Raviteja Hotel Lane, Kamala Nagar. Cell: 9440200216. ● **VIZIANAGARAM:** 2nd Floor, Fathima Plaza, Near: R.T.C. Complex, Ph: 551210.

పై కేంద్రాలలో ప్రత్యక్ష శిక్షణలో చేరే విద్యార్థులు ఫీజు చెల్లించిన వెంటనే స్పోకెన్ ఇంగ్లీష్ డైరెక్ట్ కోచింగ్ మెటీరియల్ 7 పుస్తకాలు + KVR ఫోల్డర్ ఫైల్ ఉచితంగా అడిగి తీసుకోండి.

కార్టూన్ కదంబం


గడ్డి దొరకనట్టుంది సార్, పశుగ్రాసం లెక్కల కాగితాలు లాక్కు తింటూంది

ప్రభాకరన్
ఎల్‌టిటిఇ టివి ఛానల్


అమెరికా ప్లేన్ షాప్
సార్, ఇది మీకు బాలా బాగుంటుంది కొమ్ములు అదనం
ఎఫ్-16
పాక్
ఎఫ్-18
భారత్
పాక్‌కు ఎఫ్-16 విమానాలు
నారు



వివేకానందా ఇన్‌స్టిట్యూట్‌లో ప్రతిరోజూ ఒక గంట ఇంగ్లీషు మాట్లాడటం నేర్చుకున్నాను.

ఇప్పుడు నేనొక ఇంగ్లీషు న్యూస్ రీడరా అని అందరూ అడుగుతున్నారు.

మీ జీవితం కూడా మారాలంటే వివేకానందా ఇన్‌స్టిట్యూట్‌లో ప్రతిరోజూ ఒక గంట గడిపితే చాలు. గత 25 సంవత్సరాలలో 16 లక్షల ప్రజల జీవితం మెరుగుపడింది.

సరళంగా ఇంగ్లీషు మాట్లాడటం నేర్చుకొని జీవితంలో పురోగమించటానికి మా ప్రత్యక్ష శిక్షణా కేంద్రంతో నేడే సంప్రదించండి.

HYDERABAD:

S. R. NAGAR..............	☎ 23714330
DILSUKHNAGAR.........	☎ 24044352
VANASTHALIPURAM...	☎ 24122464
MEHDIPATNAM.........	☎ 55755888
A. S. RAO NAGAR......	☎ 55497992
NARAYANAGUDA........	☎ 55155441

RAJAMUNDRY..........	☎ 2422003
KAKINADA................	☎ 2386638
VISAKHAPATNAM.....	☎ 2738892
VIJAYAWADA..........	☎ 5530053
GUNTUR..................	☎ 2238541
NELLORE................	☎ 2327702
THIRUPATI..............	☎ 2252878
CUDDAPAH.............	☎ 224445
ANANTAPUR............	☎ 241029
KURNOOL	☎ 248099
PRODDATUR............	☎ 250550

డైరెక్టు కోచింగు క్లాసులలో చేరలేనివారు మా **'హోమ్ స్టడీ కోర్స్'** మూలంగా ఇంట్లో ఉంటూనే తీరిక సమయంలో ఈజీగా ఇంగ్లీషు నేర్చుకోవచ్చు. మొత్తం కోర్సు ఫీజు **రూ. 575/-** మాత్రమే. **(044) 24347034, 24341216** నెంబరుకి ఫోన్ చేస్తే చాలు. కోర్సు పాఠాలు **VPP** ద్వారా మీ ఇంటిని వెతుక్కుంటూ వచ్చేస్తాయి.

VIVEKANANDA INSTITUTE

9, Madley Road, T.Nagar, Chennai-600017.

అందమైన చేతిపని

లేసు అల్లిక

గోదావరిజిల్లాల నరసాపురాన్ని అంతర్జాతీయ స్థాయిలో చెప్పుకునేలా చేసింది ఓ "పనితనం". శ్రమ సౌందర్యం అనే కవుల మాటకు తగ్గ ఆ పనితనం పరిశ్రమ అయ్యింది. కేవలం యాభై కిలోమీటర్ల ప్రాంతంలో ఉన్న ఒక ఇంటిపరిశ్రమ ప్రపంచమంతటికీ నచ్చినదైంది. మెచ్చినదైంది. అదే అందమైన చేతిపనితనం "లేసు అల్లిక".

లేపాక్షి-కలంకారీ అద్దకాలు, చేనేత పరిశ్రమల్లాగా సుదీర్ఘప్రాంతంలో ఒకే హస్తకళగా విస్తరించిన కళ ఈ నరసాపురం లేసుల పరిశ్రమ. జాకెట్లు, టీ షర్టులు, హేండ్‌బ్యాగ్‌లు, చీరెలకు అంచుల్లాగా కుట్టుకునే లేసుబోర్డర్లు, కర్టెన్లు, టీవీ-ఫోన్-ఫ్రిజ్‌లపై వేసేవి ఇలా ఎన్నో రకాల దుస్తులు, వస్త్రాలకు మరింత అందాన్ని చేకూర్చేది ఈ లేసులే. వీటిలోని కొన్ని రకాల డిజైన్లకు ఎవరైనా ముగ్ధులవ్వాల్సిందే.

నీలకంఠం-శంకరం

గోదావరి తీరాన...

తెల్లవారకముందే గోదావరి తల్లులు లేచి కళ్ళాపుజల్లి ఎకాఎకిన లేసు అల్లికల్లో నిమగ్నమవుతారు. మధ్యలో వంట చేసుకునేందుకు, ఇంటికి వచ్చిన భర్తకు, పిల్లలకు భోజనం పెట్టేందుకు మాత్రమే వారు లేస్తారు. టీవీ చూస్తున్నా, రేడియో వింటున్నా, పక్కవారితో మాట్లాడుతున్నా వారి వేళ్ళు మాత్రం కళాత్మకంగా కదులుతూనే ఉంటాయి. సాలీడు మాదిరిగా వేగంగా అల్లుతూ అద్భుతమైన అందాల్ని తమ చేతుల్లోంచి ఉదయింపజేస్తారు. తమ చేతి నరాలనే దారాలుగా మార్చి ఈ లేసులు అల్లుతుంటారు. గోదావరిజిల్లాల ముప్పైఅయిదు మండలాల రెండు లక్షలమంది మహిళల చేతివేళ్ళు అలా అల్లుతూనే ఉంటాయి. ఎనిమిదేళ్ళ బాలిక నుండి ఎనభైఏళ్ళ అవ్వ వరకూ ఈ లేసు అల్లికలు అల్లుతుంటారు. వీరి కళాకౌశలంతో తయారైన లేసులు విదేశాలలో ఎంత ధర పలుకుతాయో వారికి తెలియదు. కానీ రోజుకు పదహారు గంటల కళాకౌశలానికి ఓ ఐదారు రూపాయలు మాత్రం వీరి చేతులకు అందుతుంది. గడపదాటని మధ్యతరగతి అగ్రవర్ణ మహిళల నుంచి పేద కులాల మహిళల వరకూ ఈ అందమైన పనితనంలో ఉన్నారు. 'వేణ్ణీళ్ళకు చన్నీళ్ళు' అన్న సామెత మేరకు ఆదాయాన్ని సంపాదిస్తున్నారు. కొవ్వొత్తిలా తాము తరిగిపోతూ ఇతరుల వస్త్ర సౌందర్యాన్ని పెంచుతారు. కంటికి చత్వారం, నడుముకి నొప్పి, కాళ్ళుపట్టేయడం, గూని రావడం... ఇవీ వారి బోనస్‌లు.

ఈ లేసు పరిశ్రమలో మగవారి శ్రమపాత్రా తక్కువదేం కాదు. మహిళల హస్తకళా నైపుణ్యంతో తయారైన లేసులను రవాణా చేయడం, వాటిని డైయింగ్ చేసి ఎక్స్‌పోర్టు క్వాలిటీగా తీర్చిదిద్దటం వెనుక మగవారి నైపుణ్యం ఉంది. అదే సమయంలో ఈ కళాత్మక వృత్తిలో ఆడ మగ వివక్ష అన్నిచోట్లలాగే ఇక్కడా ఉంది. లేసు కంపెనీలలో ఆడవారికి, మగవారికి ఇద్దరికీ పనిభద్రత లేదు. కనీసవేతన అమలు లేదు. ఏ కంపెనీలో పని ఉందో ఎక్కే గుమ్మం దిగే గుమ్మం ఇద్దరికీ తప్పనిది. ఇళ్ళకొచ్చి దారాలు ఇచ్చి ఆర్డరు చెప్పే ఏజెంట్లు, మజూరీ డబ్బులివ్వకుండా తిప్పుకునే దళారీల తలనొప్పి అన్ని పరిశ్రమల్లో లాగే ఇందులోనూ ఉండటం షరా మామూలే!

భారతదేశంలో ఎన్నో చేతివృత్తులు, హస్తకళలు తమ వైభవాన్ని కోల్పోతున్నా, లేసులు మాత్రం ప్రపంచవ్యాపితంగా డిమాండు పెంచుకున్నాయి. ఈ లేసు అల్లికలు నరసాపురానికి అంతర్జాతీయ స్థాయిలో కీర్తిప్రతిష్టలతో పాటు విదేశీమారక ద్రవ్యాన్ని సంపాదించి పెడుతున్నాయి.

స్వీడిష్‌తీరం నుంచి గోదావరిజిల్లాకు....

సుమారు రెండు వందలేళ్ళ క్రితం స్వీడిష్ మిషనరీలు ఈ లేసు అల్లికలను నరసాపురం ప్రాంతానికి పరిచయం చేశారు. బ్రిటిష్ పాలకుల కాలంలో వశిష్ట గోదావరీ తీరంలోని వరందర్ రేవుకు ఐర్లాండుకు చెందిన మతబోధకులు వచ్చినప్పుడు వారు ఈ ప్రాంత మహిళలకు ఈ లేసు అల్లికలు నేర్పినట్లు చరిత్ర పరిశీలకులు చెబుతారు. కేవలం ఒక వ్యాపకంగా మొదలైన ఈ అందమైన పరిశ్రమ నరసాపురాన్ని అంతర్జాతీయ వాణిజ్య కేంద్రంగా మార్చింది.

అల్లిక చరిత్ర ఇంతా అంతా కాదు మరి!

"సర్వ కళల్లోకెల్లా అత్యంత కళాత్మకమైనదిగా వెలుగొందుతుంది. సున్నితమైన ఊలు ఉండల నుంచి వేలాది దారప్పోగుల నుంచి డిజైన్ల మెరుపులు మెరిపిస్తుంది. రాజుల షరాయికాలర్‌ల మీద, మహారాణుల స్లీవ్‌లెస్‌ల మీద అందమైన డిజైన్లుగా వెలుగొంది, భూగోళమంతటికీ పేరెన్నికలోకొచ్చే చక్కటి సాటీడు కళ.. అదే లేసు అల్లిక."

–జాకబ్ వాన్‌యిక్, 1651

ఈ మాటలు ప్రఖ్యాత తైలవర్ణ చిత్రకారుడు లేసు అల్లిక కళ గురించి మూడు వందల యాభై నాలుగేళ్ళ క్రితమన్నవి. మహిళలకు ఈ లేసు అల్లిక ఒక గౌరవప్రదమైన వృత్తిగా, నిజాయితీగా బతికే ఆసరానిచ్చే పనిగా ఆనాడే పాదుకుంది. క్రీ.శ. 15వ శతాబ్దం 1920ల మధ్య ఇటలీ, హాలెండు, ఫ్రాన్స్, స్పెయిన్, ఇంగ్లండ్‌లలో ఒక పరిశ్రమగా అభివృద్ధి చెందిందని చెప్పవచ్చు. పూర్వ ఈజిప్షు రాజులైన 'ఫారోస్'లు తమ నార దుస్తులమీద రంగురంగు దారాలతో అందమైన అల్లికలు వేయించుకోవడంగా మొదలైంది. పురాతన గ్రీకులు, రోమన్‌లు బంగారు తీగెలతో, రంగు ఊలు పోగులతో తమ ఉత్తరీయాలపై అల్లికలు అల్లించుకున్నారు. ఫ్లాండర్స్‌లో ఈ లేసు అల్లిక విధానాన్ని కేంట్(Kant) అన్నారు. ఒక విధంగా ఈ లేసు అల్లిక కళకు ఈ ఫ్లాండర్స్, ఇటలీలే జన్మస్థానం అంటున్నారు.

ఎంత వరకు వాస్తవమో గానీ ఈ అల్లిక కళ గురించి విచిత్రమైన గాథ ఒక వెబ్‌సైట్ వ్యాసంలో ఉంది. ఫ్రాన్స్ రాజైన నాలుగవ ఫిలిప్(1268-1341)ను అతని భార్య ప్రశ్నించిందిట. ఫ్లాండర్స్ వీధుల్లోని మహిళల దుస్తులకు అంత అందం ఎక్కడిదని ఉక్రోష పడిందిట. అంతే ఫిలిప్‌రాజు తన పన్ను వసూలు అధికారిని ఆ పట్టణానికి పంపించి తెలుసుకుని రమ్మని హుకుం జారీచేశాడుట. కానీ ఆ పట్టణ ప్రజలు వారిని తరిమికొట్టారు. దానితో ఆగ్రహించిన సదరు ఫిలిప్‌రాజు తన సైన్యాన్ని పంపి ఫ్లెమిష్ రైతాంగానికి గుణపాఠం నేర్పాలనుకున్నాడట. అది ఆ ప్రాంత దురాక్రమణాయుద్ధంగా మారి, 1302వ సంవత్సరం జులై 11న ఫ్రెంచ్ ఆర్మీ ఫ్లాండర్స్‌ను ఓడించి తన అధీనంలోకి తీసుకుంది. ఇది ఆ గాథ.



చరిత్ర ప్రస్తావనల్లో మరో చోట ఈ లేసు అల్లికల ఫ్లెమిష్ నార బట్టల గురించి మరో ఆసక్తికర ఉదంతం ఉంది. నల్లసముద్ర తీర ఇటలీ పట్టణాలు వ్యాపారం ద్వారా ఎంతో సంపద్వంతం అయ్యాయని మనం సోషల్ పాఠాల్లో చదివే ఉంటాం. వీళ్ళు బంగారం-వెండి ఆభరణాలు మారకం వేసి సిల్కు, మిరియాలు, అల్లం లాంటి దినుసులు పొందారని చదివాం కదా! ఈ సముద్రవ్యాపారానికై కొత్తదారులు కనుక్కోవడంలో మార్కోపోలో తండ్రి నికోలస్, మేనమామ మాట్టియోలిద్దరూ చైనా లాంటి ప్రాంతాలకు వెళ్ళారు. గ్రేట్ కుబ్లాయ్‌ఖాన్‌లో కొన్నాళ్లు ఉన్నారు. ఆ తరువాత మార్కోపోలో ఖాన్‌లో డిప్లోమాట్‌గా నియమితుడై అక్కడే ఉన్నాడనీ విన్నాం. ఆ రోజుల్లోనే ఇటలీవారు తమ డాబూ, దర్పాలకు అతి ఖరీదైన దుస్తులు వేసుకునేవారు. అవి ఏంటయ్యా అంటే ఇందాక మనం చెప్పుకున్న అపురూపమైన లేసు అల్లికల ఉన్ని దుస్తులు. ఈ మార్కోపోలో సముద్రయాత్రలు-వ్యాపారాలు ఈ ఫ్లెమిష్ నారబట్టలకు, లేసు అల్లికలకు పెద్ద ఎత్తున డిమాండ్ సృష్టించింది. లేసు బోర్డర్ల చేనేత వస్త్రాల తయారీకి ప్రధానంగా ఇటలీ, ఫ్రెంచి భౌగోళిక ప్రాంతాలు కేంద్రాలయ్యాయి.



పద్నాలుగు, పదిహేనవ శతాబ్దాలలో యూరప్‌లో ఓ పెనువిషాదం జరిగింది. ఎపిడెమిక్ ప్లేగ్ వ్యాధి సంభవించి సగానికి సగం జనాభా బ్లాక్‌డెత్‌కి గురయ్యారు. దానితో వెళ్లగలిగిన స్తోమతున్నవారు చాలామంది ప్లేగ్ కలుషిత వాతావరణం ఉన్న యూరప్‌ను వదిలి ఇటలీకి వచ్చేశారు. అలా చేరినవారిలోని ధనవంతులైనవారు ఈ లేసు ఉత్పత్తులకు మంచి గిరాకీని కల్పించారు. కొనుగోలు దారులయ్యారు. వారిలోని డచ్ చిత్రకారులైతే ఎన్నో రకాల డిజైన్లను ఈ లేసు అల్లికలకు అందించారు. తమ డచ్ కళాత్మకతను ఆ విధంగా లేసు డిజైన్ల నమూనాల్లో ప్రతిబింబింపజేశారు.

ఈ ఇటాలియన్ లేసు కళాకారులు సూదితో ఏక దారప్పోగు టెక్నిక్‌ను అభివృద్ధి చేశారు. ఈ దారప్పోగులు చెక్కతో తయారుచేసిన నాడెల ద్వారా, బాబిన్‌ల ద్వారా దిండు మెత్తల మీది గలీబుల అంచుల మీద అల్లారు. ఏకదారప్పోగు విధానం, వివిధ రంగు దారాప్పోగుల విధానంలో రకరకాల లేసు అల్లికలు ప్రదర్శించారు. దీని తరువాతే సూదులతో ఏర్పాటుచేసిన మగ్గం అనే పరికరం కనుగొనడానికి మార్గం దొరికింది. దీనిని 'పిన్ వర్క్' అన్నారు. ఈ ఫ్లాండర్స్-ఇటలీ ఇరుప్రాంతాల ఆర్థిక సంబంధాల మధ్య లేసు అల్లిక కళ ఎన్నెన్నో ప్రయోగాలతో అభివృద్ధి చెందిందని చెప్పడం అతిశయోక్తి కాదు.

1480-1590-1630ల మధ్య ఈ లేసు అల్లికల డిజైన్‌లలో పూలు, అందమైన ముఖాకృతులు, ప్రకృతిదృశ్యాలు, పక్షులు తదితర పద్ధతులు వచ్చి మరింత కళాత్మకం అయ్యింది. ఈ విధంగా ప్రత్యేకించి ఈ లేసు అల్లిక కళాత్మకతకు ఇటలీ-ఫ్లాండర్స్‌లు జన్మస్థలాలే కాదు, వాటి అభివృద్ధికి, మరెంతో సాంస్కృతిక వారధిగానూ ఉపయోగపడిందని చరిత్రలో పేర్కొన్నారు.

(ఆధారం 'ది బర్త్ ప్లేస్ ఆఫ్ లేస్'-జెలాఫ్‌రెక్స్. **Lacemaking@msn.com** వెబ్‌సైట్ వ్యాసం)

ఇంత చరిత్ర, కథా కమామిషూ ఉన్న ఈ లేసు కళ మన దేశానికి వచ్చిన స్వీడిష్ మతబోధకులు మన రాష్ట్రంలోని గోదావరి జిల్లాల మహిళామణులకు నేర్పడం యాదృచ్ఛికమే.

ఈ లేసుకళకూ వాటిల్లిన సంక్షోభం

దశాబ్దాల కాలంగా నరసాపురం లేసుపరిశ్రమ తిరుగులేని విధంగా వెలుగొందుతోంది. నరసాపురం పరిసర ప్రాంతాల్లో సుమారు యాభై లేసు కంపెనీలున్నాయి. లేసు వ్యాపారుల మధ్య అనారోగ్యకర పోటీ, అల్లికల్లో సృజనాత్మకతను ప్రదర్శించలేకపోవడం, అత్యాశతో నాణ్యతను విస్మరించడం ఈ సంక్షోభానికి కారణం. మరోపక్క చైనా దేశంలోని సోషలిస్టు సమాజపు

లేస్‌పార్క్ ద్వారా నరసాపురం లేస్ పరిశ్రమ అభివృద్ధి

పార్క్ అధికారి పార్థసారధితో ముఖాముఖి

ప్రజాశక్తి: లేస్ పార్క్ ఏర్పాటు గురించి చెప్పండి.

వాస్తవానికి 2003లో పార్కు ప్రారంభించినా 2004 మార్చి నుంచి దీనిని అమలులోకి తీసుకొచ్చాం. ఈ లేసుల అల్లికలో ఇటీవల చైనా తన పద్ధతిలో బాగా అభివృద్ధి చేసింది. సమిష్టి అల్లిక కేంద్రాలు పెట్టింది. మ్యూచ్‌వల్ ఎయిడెడ్ కో ఆపరేటివ్ సొసైటీలు ఏర్పాటుచేసి ఎంతో అభివృద్ధి సాధించారు. ఆ తరహాలో ఇక్కడ కూడా అభివృద్ధి చేసి, మహిళల్లో స్వయం సమృద్ధి సాధించాలన్నదే ఈ లేసుపార్క్ లక్ష్యం.

ప్ర.శ.: ప్రపంచమార్కెట్టులో మన లేసు ఉత్పత్తుల స్థాయి గురించి...

గతంలో మన నరసాపురం లేసు దుస్తులు, ఉత్పత్తులు 40 బిలియన్ల టర్నోవర్‌తో ప్రపంచమార్కెట్టులో అగ్రభాగాన ఉంది. చైనా నుంచి వస్తున్న లేసు అల్లికలకు ఇప్పుడు బహుళ ప్రాముఖ్యత పెరిగింది. ప్రస్తుతం మన లేసు పరిశ్రమ దాని పోటీని ఎదుర్కొంటోంది. చైనా లేసు అల్లిక మెకనైజ్డ్ అయ్యింది. ఆధునిక పద్దతులతో అవి మార్కెట్టులో అత్యంత ఆకర్షణీయంగా ఉంటున్నాయి. చేతి అల్లికలకుండే కళాత్మకత మిషన్ అల్లికకు రాదు. బహుశా అదే మన నరసాపురం అల్లికను నిలబెడుతుంది.

ప్ర.శ.: లేస్ పార్క్ నిర్వహణ ద్వారా తీసుకుంటున్న చర్యలు వివరించండి.

గోదావరి జిల్లాలోని 6 మండలాల్లో 97 గ్రామాల్లో మహిళలతో 'అలంకృతీ లేసు తయారీదారుల మహిళా పరస్పర సహకార సంఘాలు' ఏర్పాటుచేశాం. ప్రతీ గ్రామంలోనూ ఒక మహిళను కేటాయించి నాణ్యతా ప్రమాణాలు పెరిగేందుకు చర్యలు తీసుకున్నాం. దారాలు, క్లాత్ హోల్‌సేల్ రేటుకి ఈ అల్లిక మహిళలకు అందే ఏర్పాట్లు చేశాం. అల్లిన లేసుల డైయింగ్ చేయడానికి చెన్నయ్ దాకా వెళ్ళకుండా, ఈ లేసుపార్క్‌లోనే ఏర్పాటుచేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాం.



నిజమైన అభివృద్ధి అక్కడి వస్తూత్పత్తిలో సహజంగా ఉంటుంది. మన దేశానికి చేరినట్లే చైనాకు కూడా మతబోధకుల ద్వారా చేరిన ఈ లేసు కళ సాంకేతికంగా, కళాత్మకంగా ఎంతో అభివృద్ధి చెందింది. ప్రపంచంలో ఈరోజున చైనా లేసులకు చాలా ప్రాముఖ్యత వచ్చింది. చేతి అల్లికనుంచి అది మిషన్ అల్లికలుగా రావడంతో దాని ఉత్పత్తి, నాణ్యతలతో మన నరసాపురం లేసు పోటీకి తట్టుకోలేకపోవడం కూడా సంక్షోభానికి మరో కారణం.

అమెరికా, ఆస్ట్రేలియా, జర్మనీ, జపాన్, ఫిన్‌లాండ్, ఫ్రాన్స్, స్పెయిన్, యునైటెడ్ కింగ్‌డమ్ తదితర దేశాలకు నరసాపురం లేసులు ఎగుమతి అవుతుంటాయి. 1980వ దశకంలో వందకోట్ల టర్నోవరు ఉన్న లేసు పరిశ్రమ నేడు ముప్పైకోట్లకు పడిపోయింది. నాణ్యంగా, సృజనాత్మకంగా తయారౌతున్న చైనా లేసులకు ఈ దేశాల్లో డిమాండ్ పెరిగింది. ఈ కారణాలతో మన నరసాపురం లేసుపరిశ్రమకు నీరసం వచ్చింది. సంక్షోభంలో పడిపోయింది. వేలాదిమంది గోదావరి లేసు అల్లికల మహిళలు పనికోల్పోయే ప్రమాదమేర్పడింది. చైనా లేసుల ధాటికి తట్టుకొని నిలిచేలా మన ప్రభుత్వమే ఏదన్నా చేయాలి.

లేసుపార్కు... లేజీగా ఉండకూడదు మరి!

ఆర్డర్లు లేక వ్యాపారం నానాటికీ దిగజారుతోందని లేసు వ్యాపారులు ఆందోళన చేస్తున్నారు. ఈ దశలో నాణ్యత పెంచి ఒకే బ్రాండ్‌తో లేసులు తయారుచేయాలనే తలంపుతో జిల్లా కలెక్టర్ సంజయ్‌జాజు ప్రభుత్వం తరపున ప్రతిపాదించారు. లేసు వ్యాపారులు, మహిళా సంఘాలతో ఒక సమావేశం కూడా ఏర్పాటుచేశారు. ఒకే బ్రాండ్ పేరుతో అనడంతో ఎగుమతిదారులు ముందుకు రాకపోవడం సహజమే కదా! రాలేదు. దానితో ప్రభుత్వమే ఒక 'లేసుపార్కు'ను ఏర్పాటుచేసింది. దాని అభివృద్ధికై ఒక అధికారిని కేటాయించింది. ఇదొక మంచి పరిణామం. ప్రభుత్వమే మహిళలకు శిక్షణనిచ్చి లేసు పరిశ్రమలో వారిని భాగస్వామ్యం చేయడం, స్వయం సమృద్ధి చేయడం లేస్‌పార్కు లక్ష్యం. 2003 మార్చిలో ప్రారంభించిన లేసుపార్కు సంవత్సరకాలం ఏ విధమైన కార్యకలాపాలు లేకుండా ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉండిపోయింది. 2004 మార్చిలో జిల్లా అధికారులు శ్రద్ధ కనబరచి పార్కును అభివృద్ధిపరిచే దిశలో కృషి చేశారు. చైనా తరహాలో 'సమిష్టి కుట్టు క్షేత్రాలు' ఏర్పాటు చేయాలని పార్కు అధికారులు ఆలోచిస్తున్నారు. మ్యూచివల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ సొసైటీల ఏర్పాటుకై చూస్తున్నారు.

నరసాపురం లేసు వర్ధిల్లాలి!

40 బిలియన్ డాలర్ల టర్నోవర్‌తో ప్రపంచమార్కెట్టులో అగ్రభాగాన నిలచిన మన నరసాపురం పరిశ్రమ నిలబడాలి. లేసులతో రెడీమేడ్ దుస్తులు తయారుచేయించి ఎగుమతి చేయాలి. కేవలం లేసు అల్లికలే కాకుండా ఫ్యాషన్ టెక్నాలజీలో ఏరోజుకా రోజు వస్తున్న మోడల్స్‌కి అనుగుణంగా అభివృద్ధి చేయాలి. క్లాత్ విత్ లేస్, లేస్ లేని గార్మెంట్‌లు పార్కులో ఉత్పత్తి చేయించాలి. పవర్‌మిషన్లతో అల్లిన లేసులు డైయింగ్, బ్లీచింగ్‌లకోసం చెన్నయ్ తదితర ప్రాంతాలలోని డైయింగ్ సెంటర్లకు సరుకు పంపుతారు. అలాకాక పార్కులోనే నాణ్యతాప్రమాణాలతో డైయింగ్ సెంటర్‌ను నెలకొల్పేపని చేపట్టాలి. అధునాతన పద్ధతిలో చైనా ఉత్పత్తులకు ధీటుగా తయారవ్వడానికి సకల చర్యలూ చేపడితే నరసాపురం లేసు చైనా లేసుకి సైదోడుగా నిలబడుతుంది. ☆



కథ

రాఖీ కట్టినంతనే...?!

బింగి సత్యనారాయణ

వర్షం జోరున కురుస్తోంది. అతికష్టంగా ట్రాఫిక్ రద్దీని దాటుకున్న కారు వేగం పుంజుకొంది. వైపర్స్ తమ పని తాము చేసుకుపోతున్నాయి. అవినాష్ హాపీగా డ్రైవ్ చేస్తున్నాడు. అతని ఆనందానికి హద్దులేవన్నట్టుగా ముఖకవళికలు చెప్పకనే చెబుతున్నాయి. దానిక్కారణమూ లేకపోలేదు.



అప్సరసలాంటి అమ్మాయి... నిజం చెప్పాలంటే తనుకోరుకుంటున్న జవ్వని... ఇప్పుడు తన పక్కనే ఉంది. రోడ్డు కన్నా ఎక్కువగా ఆమెనే మార్చి మార్చి చూస్తున్నాడు. కాని పక్కనున్న మమతలో మాత్రం ఎలాంటి భావనలేదు. సాలోచనగా అద్దంలోంచి బైటికి చూస్తూ ముభావంగా కూర్చుంది. అవినాష్ డెక్ ఆన్ చేశాడు. ఏదో పాప్‌సాంగ్ చెవులను హోరెత్తిస్తోంది. ఆ మ్యూజిక్ బిట్‌కు అనుగుణంగా చేతివేళ్లను స్టీరింగ్ మీద ఆడిస్తూ భుజాలు వూపుతూ తనే పాడినట్టుగా పాటతో గొంతు కలిపాడు. అతని ప్రవర్తన మమతకు నచ్చకపోగా కంపరమెత్తినట్టుగా అనిపించింది. అదీగాక నిర్లక్ష్యంగా డ్రైవ్ చేస్తున్నాడు. అది కొంచెం భయం పట్టుకొంది. హై వాల్యూంలో సాగుతున్న పాటకు అతనూ స్వరం పెంచేసరికి ఆమె ముఖంలో చిరాకు, విసుగు చోటు చేసుకుంది. ఇక ఉండబట్టలేక "సార్...!" అంది. ఆమె మాట ఆమెకే వినబడలేదు. మరోసారి గొంతు పెగుల్చుకుని, గట్టిగా అంది. ఏంటన్నట్టుగా కళ్లతోనే సైగ చేశాడు. ముఖం చిట్లించుకుని డెక్ ఆఫ్ చేయమన్నట్టుగా సంజ్ఞ చేసింది. ఆఫ్ చేశాడు. తుపాను వచ్చి వెలసినట్టుగా ఆమెకి తోచింది.

అవినాష్ ఆమెవైపు తిరిగి, "మమతా! నువ్వు మాట్లాడకుండా మూతి ముడివేసుకుని, బిగుసుక్కూర్చుంటే మరేంచేయను చెప్పు!? ఐనా నువ్వు ఆఫీస్‌లో జాయినయి నెల కావస్తోంది. ఇంకా నన్ను ఓ పై ఆఫీసర్‌లా చూస్తున్నావే తప్ప, ఓ ఫ్రెండ్‌లా చూడ్డంలేదు. నువ్వు సార్ అని పిలిచిన ప్రతిసారీ నేనెంత ఇబ్బంది పడాల్సివస్తుందో నీకు తెలుసా! ముచ్చటగా... 'ముద్దు'గా అవినాష్ అని పిలవొచ్చుకదా!"

"......"

"మమతా! నీకిక్కడ ఓ విషయం తెలియటంలేదు. ఇది ట్వంటీఫస్ట్ సెంచరీ! ఎప్పుడో ఫార్టీసెవన్ కాలంనాటి లేడీలా... రిజర్వ్‌డ్‌గా సెన్సిటివ్‌గా ఉంటే ఎలా? 'బ్రతక' నేర్వాలి. అందరితో జోవియల్‌గా ఉండాలి. ముఖ్యంగా 'నా' లాంటివాళ్లతో. ఇది నీకు స్పెషల్‌గా చెప్పనక్కర్లేదనుకుంటాను."

అవినాష్ మాటల్లోని పరమార్థం మమతకి బాగాతెలుసు. రోజూ తనని చూసే 'ఆకలి' చూపులబట్టే అర్థమవుతుంది. అవినాష్‌కి తనుకావాలి. కాని ఏమి అర్థంకానట్టు మౌనంగా తలదించుకుంది మమత. కారు తన మానాన తను పోతూనే ఉంది.

మళ్లీ అవినాషే "మమతా! ఇదే నీలోనాకు నచ్చనిది. నేనిక్కడ వసపిట్టలా వాగుతూనే ఉంటే, నువ్వలా మౌనంగా కూర్చోవటంలో అర్థం? వీడో పిచ్చికుక్క. అరిచి అరిచి వూరుకుంటాడులే అనుకుంటున్నావు కదూ!" అన్నాడు కసిగా.

మమత గబాల్న తలపైకెత్తి, "సార్"... నిజానికి లోపల అలానే ఉన్న పైకి మాత్రం కాస్త ఇబ్బంది ఫీలవుతున్నట్టుగా అంది.

"మరి ఏంటి? ఆఫీస్‌లో యం.డిని. ఇప్పుడు పర్సనల్ లైఫ్. ఫ్రెండ్లీగా ఏదైనా మాట్లాడొచ్చు. ఎలాగైనా ఉండొచ్చు. మన ఏజ్‌కూడ పెద్ద డిఫ్రెన్స్‌లేదు. మహా అయితే ఓ టెన్, ఫైవ్ ఇయర్స్ ఎక్కువగా ఉండొచ్చు. అంతేకదా! ఏదో ఈ వరుణదేవుని పుణ్యామాని అతిబలవంతంగా నా కారు ఎక్కావు. లేకుంటే రొటీన్‌గా సిటిబస్‌లో వెళ్లేదానివి కదూ!"

"....."

"ఏంటి మమతా! నువ్వలా ఉండే బదులు ఏ.కె. 47తో తూట్లు తూట్లుగా కాల్చి చంపేయరాదు. నీ మౌనాన్ని నేను భరించలేకపోతున్నాను. బైటెంత మంచి అట్మాస్ఫియర్. 'నల్లటి' చీకటి... ముత్యాల్లాంటి వానచినుకులు... ఇందులో 'మనమిద్దరమే'... ఏదైనా 'స్వీట్ నథింగ్స్' చెబుతూ ఉంటే ఎంత మజాగా ఉంటుంది..."

అతని మాటలు వింటున్న మమతకు ఒంటిమీద గొంగళిపురుగులు పాకుతున్నంత అసహ్యంగానూ, కంపరంగానూ ఉంది. కాని భరించాలి. అమ్మకోసం భరించాలి. అస్సలే అమ్మ హార్ట్ పేషెంట్. డైలీ మందులకు మూడంకెల నోట్ కావాలి. ఆ తర్వాత ఆపరేషన్‌కు డబ్బులు కావాలి. అమ్మ నన్ను ఎంతో కష్టపడి చదివించింది. తనకు నేను, నాకు అమ్మ తప్ప ఇంకెవ్వరూలేరు. ఇతని మాటలకు ముక్కుమీద గుద్దినట్టుగా ఇక్కడే సమాధానం ఇవ్వగలను. కాని ఆ తర్వాత పరిణామం. నిరుద్యోగ అవతారం. అందుకోసమే ఇతనితో ఇంతసైలెంట్‌గా ఉంది. అవసరం ఉన్నా లేకున్నా, కావాలని చాంబర్‌లోకి పిలిపించుకోవటం, అతి చొరవతో రెండర్థాల మాటలతో వేధించడం ఇబ్బందికరమైన చూపులతో హింసించడం, మామూలైపోయింది. ఇతను ఇలాగే ప్రవర్తిస్తే జాబ్‌కు 'గుడ్‌బై' చెప్పి ప్రత్యామ్నాయంగా ఏదో చూసుకోవాలి తప్ప. ఇతనికి లొంగే ప్రసక్తే లేదు!!"

అనుకుంది తన మనసులో.

"మమతా"! అన్నాడు వినుగ్గా. ఉలిక్కిపడి ఆలోచనల నుండి తేరుకుంది.

"డైరెక్టగా పాయింట్‌కొస్తున్నాను. చెప్పక తప్పేట్టులేదు. నిన్ను గాఢంగా ప్రేమిస్తున్నాను. నువ్వు నాక్కావాలి మమతా!" అన్నాడు స్థిరంగా.

ఒక్కసారి పక్కన పిడుగుపడ్డట్టుగా మమత అదిరిపడింది. ఏ మాటయితే అతని నోట వినకూడదనుకుందో విననే వింది.

"నువ్వు ఇంటర్వ్యూకొచ్చినరోజు నిను చూడగానే షాకయ్యాను. ఎందుకనో తెలుసా! ఏ దేవకన్యో దివినుండి మిస్సయ్యి భువికొచ్చిందోమోనని అనుకున్నాను. అస్సలు నీ అందంచూస్తే రతిదేవిని తలదన్నేదిలా ఉందంటే నమ్ము!! నిన్ను ఒక్కక్షణం చూస్తేచాలు. ఏ సన్యాసికైనా రిమ్మ తెగులు పుట్టాల్సిందే! నిన్ను సృష్టించిన ఆ బ్రహ్మయినా, నిన్ను వదల్లేక వదల్లేక అఇష్టంగానే వదిలిపెట్టి ఉండొచ్చు. అసలు నువ్వు మాలాంటి హైక్లాస్ ఫ్యామిలీలో పుట్టాల్సిన దానివి. ఫ్రాంక్‌గా చెప్పాలంటే, నా మారేజ్‌కు ముందు నువ్వు కనబడిఉంటే తప్పకుండా నిన్నే... నిన్నే పెళ్ళి చేసుకొనేవాణ్ణి తెలుసా! బ్యాడ్‌లక్. ఏంచేస్తాం చెప్పు!! అందుకే నిన్ను కావాలనుకుంటున్నాను. అది వైఫ్‌గానైనాసరే 'మరోలా' అయినాసరే!..." ఉద్వేగంగా చెప్పుకుపోతున్నాడు.

మమత కళ్లలో సన్నటి నీటి పొర కమ్ముకుంది.

"మమతా! నా మాటలు నీకు తప్పుగా అనిపించొచ్చు. కాని ఇప్పటి జనరేషన్‌లో ఇలాంటివి కామన్. లైఫ్‌ని ఎంజాయ్ చేయాలి. రేపునీది అవుతుందో కాదో తెలియదు. నీదనుకున్న ఈ రోజును సరదాలు చేస్తూ వాడుకోవాలి తప్ప, మడికట్టుకుని కూర్చుంటే ఎలా! అన్నట్టు చెప్పటం మర్చిపోయాను. నెక్స్‌మంత్ నుండి నీ సాలరీ పెంచుతున్నాను. ఆఁ ఇప్పుడు మనం పబ్‌కెళ్తున్నాం!! అక్కడికెళ్లి కాసేపు ఎంజాయ్ చేసి ఇంటికెళ్దాం ఏమంటావు?"

అప్పటిదాక మిన్నకుండిపోయిన మమత ఇప్పటికి రానని చెప్పాలనుకున్నది. "మరెప్పుడైనా వెళ్దాం..." అంది ముక్తసరిగా

"సరే నీ ఇష్టం! అన్నట్టు రేపు రాఖీ పండగ కదా! మా ఫ్యామిలీతో కలిసి హాలిడే రిసార్ట్స్‌కు వెళ్తున్నాం. నువ్వు నా పి.ఏ.వి కనుక నువ్వూ వస్తే బావుంటుంది. నాకూ పెద్దగా వెళ్లాలని లేదు. కాకుంటే నీలాంటి అందమైన అమ్మాయిలు అన్నయ్యంటూ వచ్చి రాఖీ కడితే నా గతేం కాను. అందుకని..."

మమత అతని మాటలు అర్థం చేసుకోలేని బుద్ధావతారంకాదు.

"రేపు కారు పంపించనా!" అన్నాడు కొంటెగా ఆమె కళ్లలోకి చూస్తూ.

"రేపటి సంగతి రేపు చూద్దాం సార్!"

వర్షం వెలిసింది. ఇంతలో మమత దిగాల్సినచోటు రావడంతో "ఇక్కడే ఆపండి సార్!".

కారు ఆపి మమతతో పాటు అవినాష్‌కూడా దిగాడు.

"గుడ్‌నైట్ సార్!" అంటూ రెండడుగులు వేసింది.

"ఇంతదూరం వచ్చాకా, కనీసం ఇంట్లోకి రమ్మని పిలవచ్చుకదా. మీ ఇల్లు చూసే భాగ్యం నాకు లేదా!" అన్నాడు వెనుకనుంచి మెల్లిగా.

ఇంకనూ ఈ శనిగాడు వదిలేటట్టు లేడనుకొని, లేని నవ్వుని తెచ్చిపెట్టుకుని అఇష్టంగానే, "సారీసార్! రండి!" అంది. ఇద్దరూ కదిలారు. ఇంట్లోకి వెళ్లగానే మమత తల్లి పార్వతమ్మ గుమ్మంలోనే ఎదురుపడింది. "ఏంటమ్మా! నీకెన్నిసార్లు చెప్పాలి. ఎదురుచూస్తూ కూర్చోవద్దని? టాబ్లెట్లు వేసుకుని పడుకోలేకపోయావా!"

"అదికాదమ్మా! ఇంతవర్షంలో ఎలా వస్తావోనని" అంది ఒకింత కంగారుగా.

కాస్తదూరంలో సిగరెట్ తాగుతున్న అవినాష్ పీకను పడేసి వచ్చేశాడు. ఎదురుగా వచ్చి నిలబడ్డ అవినాష్‌ని నఖశిఖ పర్యంతం గమనించింది పార్వతమ్మ. "నా పేరు అవినాషండీ! నా కంపెనీలోనే మమత పనిచేస్తుందండీ!" అని తనకు తానే పరిచయం చేసుకున్నాడు. సోఫాలో సెటిలయ్యాడు.

లోపలి నుండి మమత కాఫీ కప్పుతో వచ్చింది. కాఫీ ఇచ్చి వెళ్లిపోతుంటే. "ఇలా వచ్చి కుర్చోమ్మా!" అంది తన పక్కనున్న చోటు చూపిస్తూ. తన మనసులోని మాటను ఆవిడన్నందుకు సంతోషంతో అవినాష్ మొహం వెలిగిపోయింది. వారి సంభాషణ మొదలైంది. అవినాష్ పార్వతమ్మ మాటల్ని ఆలక్ష్యంగానే వింటున్నాడు. కాని ఎదురుగా కూర్చున్న మమతని అదోలా చూస్తున్నాడు. మమత ఇబ్బందిగా ఫీలవుతూ పక్కచూపులు చూస్తూ తలదించుకుంది. పార్వతమ్మ అవినాష్‌ను గమనించసాగింది.

"బాబూ! నిజానికి మమత ఎన్నో ఇంటర్వ్యూలకెళ్లింది. కాని ఎక్కడా ఉద్యోగం దొరకలేదు. చివరకు మీరొచ్చి మా కుటుంబాన్ని నిలబెట్టారు. ఉద్యోగమిచ్చిన మీకు చేతులెత్తి దండం పెట్టాలనుకునేదాన్ని. కాని వయసులో చిన్నవాడివి. నీ మేలు మరవలేనిది. నీ ఋణం తీర్చలేనిది." అంది వినమ్రంగా

"పిచ్చిమొహమా! 'ఆ ఋణం' తీర్చమనేకదా! మమతను కోరుకున్నది" అని మనసులో అనుకుని, పైకి మాత్రం "అయ్యయ్యో! అలాంటి పెద్ద పెద్ద మాటలు మాట్లాడి నన్ను పెద్దవాన్ని చేసేయకండి" అన్నాడు.

"అవునుబాబూ! ఈ రోజు మమతకి మంచి జీవితాన్నిచ్చావు. మంచి జీతాన్నిస్తున్నావు"...

"తను 'ఓ.కే' అంటే ఇంకా మంచి లైఫ్‌నిస్తా" నను్నాడు. అవినాష్ వచ్చినప్పటి నుండి మమత వైపు నుండి చూపులు మరల్చక మాట్లాడుతున్నాడు.

"బాబూ! నాకు ఓ కోరిక చాలకాలంగా ఉండేది. ఈ మొండి జీవితానికి ఓ కొడుకు ఉంటే చాలనుకునేదాన్ని. వాడే రేపటి బాగోగులు చూసుకుంటాడని ఆశపడేదాన్ని. అందుకే కొడుకుల్లేని నేను మమతనే కొడుకనుకుని ఎంతో కష్టపడి చదివించాను. కాని ఇప్పుడా కోరిక తీరింది బాబు. 'కొడుకు' లాంటి నువ్వు దొరికావు".

ఆ మాట వినగానే అవినాష్ నెత్తిన పిడుగుపడ్డట్టుగా అదిరిపడి పార్వతమ్మ వైపు చప్పున ముఖంతిప్పాడు. ఏం మాట్లాడాలో మింగుడు పడలేదు. ముఖం వివర్ణమైంది. మమతక్కూడ తల్లిమాటలు ఏమాత్రం అర్థంకాక పిచ్చిచూపులు అమ్మ వైపుచూస్తోంది.

"అమ్మ మమతా! నేను ప్రొద్దున్న రాఖీలు కొనితెచ్చి దేవుని దగ్గరపెట్టాను. అదీ, కాసింత పంచదార పట్రా!" అంది కూతురివైపు చూస్తూ. తన ప్రమేయం లేకుండానే లేచి వెళ్లింది మమత. అవినాష్‌కు ఏంచేయాలో పాలుపోవటంలేదు. "ఉండాలా! వెళ్లాలా!" అన్న ద్వైదీ భావనలో పడ్డాడు. హారతి పళ్లెంతో మమత వచ్చింది. అఇష్టంగా చాచిన అవినాష్ చేతికి మమత రాఖీకట్టి పంచదార నోట్లోపోసింది. కటిక విషంలా నమిలి మింగాడు. ఇక అక్కడ ఒక్క క్షణం ఉండలేక "వస్తానండి! అర్జంటుగా ఓ మీటింగ్‌కు వెళ్లాలంటూ లేచి విసవిసా గుమ్మంవరకు నడిచాడు. అతని వెనకాలే మమత నడిచింది.

"సార్...! రేపు హాలిడే రిసార్ట్సకు..." మమత ఆ మాటలనేసరికే అవినాష్ చాల అడుగులు వేశాడు. వడివడిగా సాగుతున్నాయి. అతని అడుగులు. విన్నా వినబడనట్టుగానే ఉంది అతని వాలకం. అటువైపే గుమ్మందగ్గర నిలబడి చూస్తోన్న మమత భుజంపై చల్లగా ఓ చెయ్యిపడింది. మమత వెనుదిరిగి చూసింది. "అమ్మ!" సూటిగా ఆమె కళ్లలోకి చూసింది. పార్వతమ్మ నిర్మలంగా, నిరాడంబరంగా ఉంది. తను కొన్ని రోజులనుండి మానసిక సంఘర్షణ, హృదయవేదన కొద్దిగా తగ్గింది. బిడ్డ మనసు అర్థం చేసుకున్న దానిలా, మెల్లిగా కనులతోనే చెబుతూ తలపంకించింది పార్వతమ్మ.

వానకు తడిసిన కుక్క ఇంట్లోకి జొరబడబోయింది. పార్వతమ్మ కర్రతో ఒక్కటేసింది. అది కుయ్యో అంటూ దానితోక ఒక్కసారి బారుగా చాపింది. మళ్ళీ వెంటనే కుక్కతోక వంకరే... అన్నట్టు యథాప్రకారం వంకరతోకతో పారిపోయింది.

అది చూసిన మమత ఒళ్ళు ఝల్లుమంది.

"రాఖీ కట్టినంత మాత్రాన ఈ అవినాష్ కూడా...?"

★

పి.ఎం.సుందరరావు

తోక ముడిచిన నక్క

ఒక అరణ్యంలో అన్ని జంతువులతోపాటు ఒక నక్క నివసిస్తుండేది. పేరు కులాసారావు. దానికి పేరుకి తగ్గట్టుగానే కష్టపడకుండా కబుర్లు చెప్పి కులాసా చెయ్యడమంటే చాలా ఇష్టం. అన్నింటికీ బడాయి కబుర్లు చెప్తూ, ఎవరైనా పెట్టిన ఆహారం తిని బతుకుతుండేది.

కులాసారావు ఓ రోజు హాయిగా తిని పడుకోగానే మెరుపులాంటి ఆలోచన వచ్చింది. నేను ఈ అడవికి రాజునైతే, నా బతుకు విందు వినోదాలతో, గౌరవ మర్యాదలతో హాయిగా గడిచిపోతుంది కదా' అనుకుంది. తన ఆలోచనను వెంటనే అమలు చేయాలనుకుంది.

ఆలోచనలతో నిద్రపట్టక నక్క అటూ ఇటూ తిరగసాగింది. అప్పుడు ఓ కుక్క వచ్చి, "ఏంటి విశేషాలు?" అని అడిగింది. తనకు వచ్చిన ఆలోచన సంగతి చెప్పి, సలహా ఇవ్వమంది నక్క.

"నక్క బావా! ఈ అడవికి రాజైన సింహం మనల్ని చాలా చక్కగా పరిపాలిస్తోంది. ఆ సింహం కాకుండా మరొకరు రాజుగా వుండటాన్ని ఏ ప్రాణీ అంగీకరించే స్థితిలో లేదు" అని చెప్పింది.

ఆ మాటలు వినలేదు కులాసారావు. ఎలాగైనా ఈ అడవికి తానే రాజు కావాలనుకుంది. ముందుగా ఇతర జంతువుల మద్దతు సంపాదించాలనుకుంది. మరునటి రోజు సాయంత్రం మర్రి చెట్టు కింద సమావేశం కావాలని సింహానికి తెలియకుండా జంతువులన్నింటికీ వర్తమానం పంపింది.

ఆ సాయంత్రం జంతువులన్నీ మర్రిచెట్టు వద్దకు చేరాయి. కులాసారావు విలాసంగా వచ్చి, "ప్రియమైన జంతువులారా! నేను ఈ అడవికి రాజు కావాలనుకుంటున్నాను. ఇప్పుడు సింహం ఎన్నో ఏళ్ల నుండి మనల్ని పరిపాలిస్తోంది. నాకు ఒక్క అవకాశం ఇవ్వండి. మీ అందరూ నాకు మద్దతు ఇస్తే, ఇప్పుడే ఆ సింహాన్ని రాజుగా తొలగించి, నేను రాజునవుతాను" అంది.

ఆ మాటలు విని జంతువులన్నీ ముఖాముఖాలు చూసుకున్నాయి. ఆ నక్కకు గుణపాఠం నేర్పాలనుకున్నాయి. "నక్క బావా! అక్కడ దారికి అడ్డంగా వున్న పెద్ద చెట్టు మాను తొలగిస్తే నిన్నే ఈ అడవికి రాజుగా అంగీకరిస్తాం" అన్నాయి.

నక్క, "అదెంత పని" అని చెట్టు మాను దగ్గరకు వెళ్లింది. దానిని తొలగించబోయి మీద పడేసుకుంది. బాధతో 'కుయ్యో....మొర్రో....' అంటూ కేకలు పెట్టింది. అప్పుడు పెద్ద జంతువులు నాలుగైదు వచ్చి, నక్క మీద పడిన మానును తొలగించాయి.

మానును తొలగించలేని తనను రాజుగా జంతువులు అంగీకరించవని గ్రహించిన నక్క సిగ్గుతో అక్కడి నుండి తుర్రుమంది. మరెప్పుడూ మనసులోకి రాజు కావాలన్న ఆలోచనను కూడా రానివ్వలేదు.





చిన్నారి చిత్రకారులు



శ్రావణ్ కుమార్, 6వ తరగతి, ఎపిఎస్‌డబ్ల్యుఆర్ స్కూల్, రుక్మాపూర్, కరీంనగర్.

గుంటకల లావణ్య, నెహ్రూ కెనడీ అప్పర్ ప్రైమరీ స్కూల్, బావాజీ పేట, విజయవాడ.



ఆర్.కృష్ణవేణి, 10వ తరగతి, శ్రీశాంతినికేతన్ స్కూల్, పెనుబల్లి, ఖమ్మం.

మీరూ ఇలా బొమ్మలు వేస్తారా?

చిన్నారులూ... మీకూ ఈ నేస్తాలకుమల్లే బొమ్మలు వేయడం వచ్చా. మరైతే ఆలస్యమెందుకు? వేసి మాకు పంపండి ప్రచురిస్తాం. మా చిరునామా: **చిన్నారి చిత్రకారులు**, బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్ నగర్, హైదరాబాదు.

వి'చిత్రం'



నేస్తాలూ... ఈ వారం వి'చిత్రం' నిజంగా చిత్రంగా వుందికదా. మీకు ఈ చిత్రాన్ని చూపించడానికి వారం రోజులు ఎదురుచూడాల్సి వచ్చింది తెల్సా. సరే. అసలు విషయానికి వచ్చేస్తున్నాం. ఈ బొమ్మను చూస్తుంటే మీకు ఏవేం కనిపిస్తున్నాయి? ఏంటి అంత హడావుడి పడిపోతున్నారు. ఊ... చెప్పండి. ఏంటీ? బోలెడన్ని క్రూర, సాధు జంతువులు, పక్షులు, జలచరాలు... కనిపిస్తున్నాయా? అంతేనా ఇంకేమీ కనిపించడంలేదా? అర్రే చిన్నారులూ... ఇవన్నీ ఏ ఆకారంలో ఇమి... వున్నాయి? ఆ... మనిషి తలలో. అంటే ఆ బొమ్మలో మానవుడు కూడా వున్నట్టేకదా. న... చిన్నారులూ... ఇప్పుడు మీకు అసలు పరీక్ష పెట్టబోతున్నాం. ఈ బొమ్మలో మొత్త... ఎన్ని జంతువులు, పక్షులు... అవేనర్రా ఇందాక మనం చెప్పకున్నామే... ఆ... అవి ఎ... వున్నాయో లెక్కించి చెప్పాల్సిన పని మాత్రం మీదే.

అబ్బా! ఇంకా ఆలస్యమెందుకు? పెన్నో, పెన్సిలో తీసుకుని ఒక కాగి... మీద రాసేసెయ్యండి. అలాగే ఈ బొమ్మను మీ ఫ్రెండ్సుకు చూపించ... మరువకండే. వాళ్లను కూడా అడగండి. ఎవరు ఎక్కువ జీవులను గుర్తించగలుగుతారో చూడండి. ఓకేనా.

టాటా... బైబై.

❄



కవల పిల్లులేవి?





వీరి వీరి గుమ్మడిపండు...

వీరి పేరేమి?



హలో! ఈ వారం వీరి వీరి గుమ్మడి పండులో వచ్చినవారెవరో మీకు తెలుసా? అయినా ఈయన ఎవరో తెలియకుండా ఎలా వుంటుందిలెండి. కమ్యూనిస్టు నాయకుడు, ప్రజాశక్తి మాజీ సంపాదకులు అయిన ఈయనెవరో తెలిసిపోయిందా. మీరు పిడుగులని, ఎవరినైనా ఇట్టే కనిపెట్టేస్తారని మాకు తెలుసులే. అయితే ఇవాళే ఇప్పడే కార్డుమీద రాసి పోస్ట్ చేయండి. మరి మా చిరునామా: **వీరి వీరి గుమ్మడిపండు**, బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్ నగర్, హైదరాబాదు.

సరైన సమాధానాలు రాసినవారు

బి.రవికిరణ్‌రెడ్డి, 7వతరగతి, వరంగల్. డి.విశ్వనాథ్, 9వతరగతి, ఆదోని. డి.అనిల్‌కుమార్, 6వతరగతి, ఆదోని. పి.జయశ్రీ, 7వతరగతి, చిలకలూరిపేట. కె.అజయ్, 2వతరగతి, శ్రీకాకుళం. పి.పృథ్వీ, చిలకలూరిపేట. బి.సునీత, 8వతరగతి, జగ్గయ్యపేట. డి.సంధ్య, 8వతరగతి, బట్టువల్లి, ఖమ్మం. యు.యు.బాబునరేంద్ర, 7వతరగతి, టి.నయీం, డి.రుక్సానాభాను, యు.నిఖిత, ఎం.శ్రావణి, ఎస్.అఫ్సానా నస్రీన్, 4వతరగతి, డి.రిహానాభాను, ఎ.సుమలత, ఎం.షబ్బీర్‌హుస్సేన్, ఎం.అమరేష్, యు.ఈరన్న, బి.రవితేజయాదవ్, 9వతరగతి, శ్రీవేణువిద్యాలయం, లక్ష్మీపేట, ఎమ్మిగనూరు. ఎన్.సుజన, 3వతరగతి, గుంటూరు. ఎం.సబియా, 7వతరగతి, కర్నూల్. జి.సాయికళ్యాణ్ ప్రసాద్, 5వతరగతి, పాలకొల్లు. బాసిన మౌనిక, పాలకొల్లు. కె.నారాయణ, 6వతరగతి, కె.మల్లేష్, 6వతరగతి, సోమశిల, మహబూబ్‌నగర్. పి.నాగజ్యోతి, 8వతరగతి, బసినికొండ, చిత్తూరు. ఎస్.లోహిత, 3వతరగతి, ఎస్.శరత్‌చంద్ర, పాలకొల్లు. బొర్రా సుశీల, 9వతరగతి, నగరం.



❄

గతవారపు జవాబు:
జెమిని గణేశన్

ఎవరతను?

ఒకప్పుడు అతనిని అసలు చూడలేకపోయాను. కాని ఇప్పుడు అతని వైపే చూసేలా ఆకట్టుకున్నాడు. అతని ఎర్రదనం ఇట్టే ఆకర్షిస్తున్నది. నా కళ్లు అతనికే అంకితమైపోయాయి. నా మనసు అతని అందానికి స్తంభించిపోయింది. ఇంతలో నాలో ఏదో కలత. ఏంటీ? అతను వెళ్లిపోతున్నాడు. అతను నానుండి దూరమవుతున్నాడు. కొద్దికొద్దిగా కనుమరుగవుతున్నాడు. అతని ఎడబాటు దుఃఖ పూరితమవుతోంది. ఇంతలో ఏవో మాటలు "నేస్తమా బాధపడకు... నేను ఉదయాన్నే వస్తాను. ఇప్పుడు మీ మామ వచ్చే వేళయింది. నేనింకా వుంటే అతనికి కోపం వస్తుంది. అది ప్రకృతి విరుద్ధం కూడా . మీ మామ చల్లని ఒడిలో హాయిగా నిద్రించు". అంతే. అతను పూర్తిగా మాయమైపోయాడు. ఇంతకీ అతనెవరు? తెలీకపోతే పేజీ తిరగేసి చూడండే.

[illegible]

బి.నాగిణి, కొండపి, ప్రకాశం.

బర్త్‌డే గ్రీటింగ్

హాయ్ నేస్తాలూ...! వేసవికాలం కదా. ఇంకొన్ని రోజులు పోతే మీకు సెలవులు ఇచ్చేస్తారు. అప్పుడు మీ నేస్తాల పుట్టినరోజులు వచ్చాయనుకోండి. శుభాకాంక్షలు ఎలా చెప్తారు? గబగబా షాపుకెళ్లి ఒక గ్రీటింగ్ కార్డు కొనుక్కొచ్చి పేరు రాసి ఇచ్చేస్తారా?! అబ్బే... ఇది చాలా పాత పద్ధతే. కొత్తగా ఏదైనా ఆలోచించొచ్చుకదా. ఆ... మీరే గ్రీటింగ్ తయారుచేసి ఇస్తే... బానేవుంటుందా! ఆ... మరి గ్రీటింగ్ తయారు చేయడం ఎలాగో నేర్చేసుకుందామే.



ఏమేం కావాలంటే... మందపాటి కార్డు, కత్తెర, గమ్, స్కెచ్ పెన్నులు, పెన్సిల్, తెల్లటి కాగితం.

ఎలా చేయాలంటే... ముందు మీరు తెల్ల కాగితం తీసుకోవాలి. దాని మీద మీరు ఎంత గ్రీటింగ్ కార్డయితే చేయాలనుకున్నారో అంత ఎలుగుబంటి బొమ్మ వేయాలి. ఎలాగంటే... అచ్చంగా ఒకటవ బొమ్మలో వున్నట్టన్నమాట. తర్వాత దాని ఔట్‌లైన్ చుట్టూ కత్తిరించుకోవాలి. ఇప్పడు దాన్ని జాగ్రత్తగా మందపాటి కార్డుమీద పెట్టి దాని ఆధారంగా ఔట్‌లైన్ గీయాలి. తర్వాత ఆ ఆకారంలో కార్డును కత్తిరించుకోవాలి. ఇప్పడది ఎలా కనిపిస్తుందంటే... రెండవ బొమ్మలోలాగా. ఆ... అందులో లాగా తల కింద పెన్సిల్‌తో రెండు గుర్తులు పెట్టుకోవాలి. సరిగ్గా అక్కడ కార్డుని జాగ్రత్తగా మడవాలి. ఇవి చేతులన్నమాట. ఆ... తర్వాత తెల్లకాగితం మీద ఎలుగుబంటి మొహం, పాదముద్రలు, గుండె బొమ్మలు వేసి కత్తిరించుకోవాలి. అన్నట్టు పూలు కూడా వేసుకుని కట్‌చేసుకోవాలి. వీటికి చక్కని రంగులు వేసి కార్డుమీద అతికించాలి.

చివరిగా ఎలుగుబంటి తల కింద పూల మధ్యన శుభాకాంక్షలు తెలుపుతూ రెండు మంచి వాక్యాలు రాయండి. మీకు కవితలు వస్తే మరీ మంచిది. ఎంచక్కా కవిత రాయొచ్చు. అంతే బర్త్‌డే గ్రీటింగ్ రెడీ. ఇప్పడు దీన్ని కవర్‌లో వుంచి మీ స్నేహితులకు బహూకరించొచ్చు. ఉపాయం బావుందా. మరైతే ఈ పుస్తకాన్ని జాగ్రత్తగా దాచిపెట్టుకుని వేసవి సెలవుల్లో చేసెయ్యండే. బైబై.



పొత్తూరి రాజేంద్రప్రసాద్‌వర్మ

ఎంతో అనుభవంతో వయస్సుమీరిన డాక్టర్‌లా ఉంది ఆసుపత్రి.

పురాతన భవనాలు దూర దూరంగా ఉన్నాయి. ఆ భవనాలకు మధ్య పెద్ద పెద్ద చెట్లు వరుసగా ఉన్నాయి. వచ్చిపోయేవారితో హడావుడిగా ఉంది. ఓ పక్క వాహనాలు వరుసగా ఉన్నాయి. మాసిపోయిన తెల్ల రంగుతో ప్రయాణానికి సిద్ధంగా ఉన్న అంబులెన్సు.

అది చెన్నైలో ఆంధ్రమహాసభ వైద్యాలయం.

వైద్యుడే... దేవుడు!

ఆ ప్రాంతంలోనే కాకుండా దూరప్రాంతాల నుంచి ఎంతోమంది రోగులు వస్తుంటారు. నమ్మకమైన వైద్యులు ఉండటంతో ప్రైవేటుగా ఎన్ని ఆసుపత్రులు ఉన్నప్పటికీ చాలామంది అక్కడికే వస్తుంటారు.

మధ్యాహ్నం మూడుగంటలైంది.

ఎండాకాలం కావడంతో వాతావరణం వేడిగా ఉంది.

మారుమూల చెట్టువారన పల్లె ప్రాంతం నుంచి వచ్చిన నలుగురు వ్యక్తులు కిరోసిన్ స్టవ్‌పై వంట చేసుకుని తింటున్నారు. వారికి సంబంధించిన వారు ఎవరైనా ఆసుపత్రిలో ఇన్‌పేషెంట్లుగా ఉన్నారేమో... మనుషుల మొహాల్లో వెతికినా ఆనందం కనిపించడం లేదు.

ఇంతలో టాక్సీ ఒకటి దూసుకుని వచ్చింది.

అందులో నుంచి యాభైఏళ్ల ఊర్మిళను కారులో వారంతా కిందకి దించాడు. లోపలి నుంచి వార్డుబోయ్‌లు వీల్‌చైరు తీసుకువచ్చారు.

ఆమె అతికష్టంపైన ఎక్కి కూర్చుంది.

'ఆర్థోపెడిక్ సెంటర్'కు తీసుకువెళ్లమని చెప్పడంతో ఆ వైపునకు వీల్ చైర్‌ను తీసుకుని వెళ్లారు.

"నాడీ మండల వ్యాధి సోకింది. ఆంధ్రమహాసభ వైద్యశాలలో డాక్టర్ మోహన్‌కుమార్ దగ్గరికి తీసుకుని వెళ్లమని చాలామంది చెప్పారు. ఇక్కడికి తీసుకువచ్చే స్థోమతు లేదు. అయినప్పటికీ డాక్టర్‌పై నమ్మకంతో అప్పుచేసి మరీ తీసుకుని వచ్చాం..." ఊర్మిళ భర్త రాజేశ్వరరావు చెప్పాడు.

ఆసుపత్రి సిబ్బంది ఆ మాటల పట్ల పెద్ద ఆసక్తి చూపలేదు.

ఔట్ పేషెంటు విభాగంలో పేరు నమోదు చేయించి ఆర్థోపెడిక్ విభాగం వైపు ఊర్మిళను తీసుకుని వెళ్లారు. ముందుగా సిబ్బందితో చెప్పడంతో అక్కడ బెడ్‌ను కూడా ఎలాట్ చేశారు.

ఊర్మిళను బెడ్‌పై పడుకోపెట్టారు.

డ్యూటీ డాక్టర్ సాధారణ పరీక్షలు జరిపి ఇంజక్షన్ చేశారు. కొన్ని మందులు కూడా రాసిన చీటీని రాజేశ్వరరావుకు అందజేశారు.

మందులు సమీపంలో మందుల షాపులో కొనుగోలుచేసి తీసుకువస్తూ వార్డుబోయ్‌ని "డాక్టర్ మోహన్ కుమార్ ఎప్పుడు వస్తారు?" అడిగాడు.

వార్డుబోయ్ ఎగాదిగా చూశాడు. తర్వాత "సాయంత్రంపూట సాధారణంగా రారు. ఈ రోజు వస్తారో రారో కచ్చితంగా చెప్పలేం. రేపు ఉదయాన్నే మాత్రం తప్పకుండా వస్తారు!" నెమ్మదిగా చెప్పాడు.

రాజేశ్వరరావు మందులు తీసుకుని వెళ్లి ఊర్మిళ పడుకున్న బెడ్ పక్కన జాగ్రత్తగా సర్దాడు.

"నరాలకు సంబంధించిన వ్యాధి... చాలా అరుదుగా వస్తుంది. మా దురదృష్టం కొద్దీ వచ్చింది. నేనా రిటైర్‌మెంటుకు దగ్గరగా ఉన్నాను. ఈ ఖర్చులన్నీ ఎలా భరించగలనో... అసలు ఈ జబ్బు ఎన్నిరోజుల్లో తగ్గుతుందో..." రాజేశ్వరరావు స్వగతంలో చెప్పుకున్నట్లు పక్క బెడ్‌పై పడుకున్న వ్యక్తితో అన్నాడు.

వీల్‌చైర్‌లో ఆసుపత్రికి వస్తున్న డాక్టర్

"డాక్టర్ గారి హస్తవాసి చాలామంచిది. నాడీ మండల వ్యాధిపై ఈయనకు మంచి పేరు ఉంది. తప్పకుండా తగ్గుతుంది" ఆ వ్యక్తి అనునయించాడు.

ఆ మర్నాడు ఉదయం డాక్టర్ మోహన్‌కుమార్ ఆ వార్డులోకి వచ్చేంతవరకూ రాజేశ్వరరావు అసహనంగానే గడిపాడు. ఏ విషయంపైనా దృష్టి పెట్టలేకపోయాడు.

ఉదయం తొమ్మిది గంటలకు డాక్టర్ వచ్చారు.

ఊర్మిళ బెడ్‌పై పడుకుని ఉంది.

ఆమె పక్కనే రాజేశ్వరరావు కూర్చుని ఉన్నాడు.

ఒక అమ్మాయి వీల్ చైర్‌ని తోసుకుని ఆ వార్డులోకి వచ్చింది. కుర్చీలో నల్ల కళ్లద్దాలు పెట్టుకుని ఓ వ్యక్తి కూర్చుని ఉన్నాడు. వయస్సు అరవై సంవత్సరాలుగా అనిపిస్తోంది. తల తిప్పకుండా, కదలకుండా ఎటూ చూడకుండా కూర్చుని ఉన్నాడు.

"మరో పేషెంటు లాగుంది" రాజేశ్వరరావు అన్నాడు.

రాజేశ్వరరావు మాటలు విని పక్క బెడ్‌పై కూర్చుని ఉన్న వ్యక్తి "హుష్" అంటూ సైగ చేసి, "ఆయనే డాక్టర్ మోహన్ కుమార్!" అన్నాడు నెమ్మదిగా.

రాజేశ్వరరావు ఆశ్చర్యపోయాడు.

పేషెంటు మాదిరిగా ఉన్న వ్యక్తి డాక్టరు అంటే నమ్మబుద్ధి కావడంలేదు.

ఊర్మిళ బెడ్ వద్దకు వీల్ చైర్ రాగానే స్టాఫ్ నర్సు ఊర్మిళకు సంబంధించి ఫైలు అందజేసి ఆమె జబ్బు వివరాలను డాక్టర్ మోహన్‌కుమార్‌కు వివరించింది. అతను ఫైలు తీసుకుని పరిశీలించాడు.

పేషెంటు వద్దకు తీసుకుని వెళ్లమని అడగ్గా వీల్ చైర్ ఊర్మిళ బెడ్ వద్దకు తీసుకువెళ్లారు. ఊర్మిళ చెయ్యిని అందుకుని రక్తప్రసరణ, నరాల కదలిక వంటి విషయాలను తెలుసుకున్నారు. కదలికలేని డాక్టర్ చేతిని నర్సు స్వయంగా ఎత్తి ఊర్మిళ చేతిపై ఉంచింది.

తర్వాత అతను చెప్పిన విషయాలను ఫైలులో కాగితాల్లో నర్సు రాసుకుంది. వీల్ చైర్ ముందుకు కదిలింది.

ఇదంతా చూస్తున్న రాజేశ్వరరావుకు అయోమయంగా అనిపించింది. కదలలేని స్థితిలో ఉన్న డాక్టర్ ట్రీట్‌మెంటు మొదలుపెట్టడం. అతని వైద్యం పైనే ఎంతోమంది నమ్మకం కలిగి ఉండటం, వీల్ చైర్‌పై ఆయన రావడం ఏదోలా అన్పించింది.

"ఏమండీ! ఆయనేనా మన డాక్టర్!" ఊర్మిళ దీనంగా ప్రశ్నించింది.

రాజేశ్వరరావుకు వెంటనే ఏ సమాధానం చెప్పాలో తెలియలేదు. "డాక్టర్ అలా ఉన్నా ఆయన హస్తవాసి ఎంతో మంచిది. ఆయన గురించి మనకు తెలియకపోయినా చాలా గొప్పవాడని విన్నాను. అందువల్ల నువ్వు గాబరా పడవలసిన అవసరం లేదు" భార్యను అనునయించాడు.

"పర్వాలేదంటారా?"

"మరేం పర్వాలేదు. అంతా మంచే జరుగుతుంది. నరాలు నాడీ మండలానికి సంబంధించి డాక్టర్ మోహన్‌కుమార్‌కు ఎంతో గొప్పవైద్యుడిగా పేరు ఉంది. ఆయన ట్రీట్‌మెంటుతో త్వరలోనే నువ్వు కోలుకుంటావు!"

ఊర్మిళ చిన్నగా నవ్వింది.

* * *

చెన్నైకి చెందిన కె.వి. మోహన్‌కుమార్‌కు విద్యార్థి దశ నుంచి డాక్టరు కావాలన్న కోరిక ఎక్కువగా ఉండేది. చిన్నతనం నుంచి అందుకు తగిన ఆలోచనలనే చేసేవాడు. తన చదువును కూడా ఆ విధంగానే కొనసాగించేవాడు.

మోహన్‌కుమార్ తండ్రి కె.వి. స్వామి అప్పటి

మద్రాసు మున్సిపల్ కార్పొరేషన్‌లో డిప్యూటీ మేయరుగా పనిచేసేవారు. దీంతో చిన్నతనంలోనే పెద్దవారితో పరిచయాలు ఉండేవి. తనకు డాక్టర్ కావాలని ఉందని మెడిసిన్ చదువుతానని తండ్రి వద్ద చెప్పడంతో ఆయన అందుకు తగిన ప్రయత్నాలు చేశారు.

ఎం.బి.బి.ఎస్.లో సీటు సంపాదించి మెడిసిన్ డిగ్రీ సంపాదించాడు. మెడిసిన్ డిగ్రీ ఉన్నప్పటికీ పోస్టు గ్రాడ్యుయేషన్ డిగ్రీ కాని స్పెషలైజేషన్ కాని ఎందులోనైనా ఉండాలని విద్యార్థులందరూ పరితపించేవారు. అందరూ వివిధ రకాల కోర్సుల పట్ల ఆసక్తి చూపించగా మోహన్‌కుమార్ ఆర్థోపెడిక్ కోర్సును చేయాలని నిర్ణయించుకున్నాడు.

అందుకు అనుగుణంగానే విశాఖపట్నం ఆంధ్రా మెడికల్ కళాశాలలో సీటు వచ్చింది. ఆర్థోపెడిక్‌లో ఎం.ఎస్.కోర్సు పూర్తి చేశారు. అందులో మంచి మార్కులు రావడంతో మరింత ఉన్నత విద్యను చదవాలని ఆసక్తి మొదలైంది.

తండ్రి స్వామితో ఈ విషయాన్ని చెప్పి పై చదువులు చదువుతానని కోరాడు. అప్పటికే ఎముకల వ్యాధులకు సంబంధించి ఎం.ఎస్. అయిపోవడంతో ఆపై కోర్సులు మనదేశంలో కనిపించలేదు. స్వామి డిప్యూటీ మేయరు హోదాలో ఉన్నప్పటికీ వైద్యవృత్తిని చదివి ఉండటంతో కొడుకు మోహన్ కోరిక సమంజసం అనిపించింది. తనకు చదవాలని ఆసక్తి ఉన్నప్పటికీ కుటుంబ ఆర్థిక పరిస్థితుల వల్ల చదవలేకపోయాడు. ఇప్పుడు తన కొడుకు మోహన్‌కుమార్ చదువుతానని అంటున్నాడు. అందుకు తగిన ఆర్థిక స్థోమత ఉంది. అలాంటప్పుడు చదవడానికి అవకాశం కల్పించాలని నిశ్చయించుకున్నాడు.

ఫలితంగా మోహన్‌కుమార్ ఆర్థోపెడిక్‌లో ఎం.ఎస్.కోర్సు చేయడానికి ఇంగ్లాండు ప్రయాణమయ్యాడు. 1968లో మోహన్‌కుమార్ విమానంలో ఇంగ్లాండు చేరుకున్నాడు. అక్కడ ప్రసిద్ధి పొందిన మెడికల్ కాలేజీలో చేరి ఆ కోర్సును పూర్తిచేశాడు.

తనకు ఇష్టమైన చదువు గాబట్టి ఎంతో ఆసక్తితో చదివాడు. మంచి మార్కులతో పాసయ్యాడు. ఆ ప్రాంతం ఆకర్షించడంతో కొంత కాలంపాటు అక్కడే ఉండాలని నిర్ణయించుకున్నాడు. రూం తీసుకుని ప్రాక్టీసు మొదలుపెట్టాడు.

ఆ సమయంలో జరిగిన దుర్ఘటన మోహన్‌కుమార్ జీవితంలో గొప్పమార్పును తీసుకువచ్చింది. ఊహించని ఉపద్రవం మీద పడినట్లు తల్లడిల్లిపోయాడు. తన జీవితం ముగిసిపోయిందని అనుకున్నాడు.

1972లో ఇంగ్లాండులో ఆ సంఘటన జరిగింది.

కారులో వెళుతుండగా అనుకోకుండా ప్రమాదం జరిగింది.

ప్రమాదంలో వాహనం దెబ్బతింది. మోహన్‌కుమార్ తీవ్రంగా గాయపడ్డాడు. తలకు తీవ్రమైన గాయం అయింది. ఈ ప్రమాదంలో మెదడుకు సంబంధించిన నాడీమండలం దెబ్బతింది.

శరీరంలో చాలా భాగాలు పనిచేయడం మానేశాయి. కాళ్లు, చేతులు, నడుం కింద భాగం చచ్చుబడిపోయినట్లు అయింది. ఈ ప్రమాదం అతడిని కోమాలోకి తీసుకుపోయింది.

రెండు సంవత్సరాలు ప్రపంచంతో సంబంధం లేకుండా కోమాలో ఉండిపోయాడు. బంధువులు, కుటుంబసభ్యులు అసలు మోహన్‌కుమార్ బతుకుతాడని అనుకోలేదు. దగ్గరుండి అన్ని సహాయకార్యక్రమాలు చేపట్టారు. అతని తండ్రి స్వామి స్వయంగా డాక్టర్ అయినందున ప్రత్యేక సపర్యలు చేశాడు. తనకు తెలిసిన స్పెషలిస్టు డాక్టర్లను రప్పించి చికిత్సను ప్రారంభించాడు.

రెండేళ్ల తర్వాత మోహన్‌కుమార్ మామూలు మనిషిగా మారాడు. మానసికంగా తనని తాను సమర్థించుకున్నాడు. ఇతరుల సహాయం లేకుండా తాను ఏ పనీ చేయలేనని, జీవితాంతం చక్రాల కుర్చీకే పరిమితమని తెలుసుకున్నాడు. వైద్యవృత్తిపైన ఎన్నో ఆశలు పెట్టుకున్న అతనికి అది మానసికంగా తీరని దెబ్బగా పరిణమించింది. అయినా జీవితంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్న మాదిరిగా ముందుకు దూసుకుపోయాడు.

వైద్యవృత్తిలోనే కొనసాగాలని నిర్ణయించుకున్నాడు.

1985లో చెన్నై ఆంధ్రమహాసభ వైద్యాలయంలో ఆర్థోపెడిక్ వైద్యుడిగా చేరాడు. తను కదలలేకపోయినా రోగులను పరీక్షిస్తూ తన అనుభవంతో వైద్య సలహాలు, మందులు ఇచ్చేవాడు.

చాలామంది రోగులకు అతని వైద్యంపై గురి పెరిగింది. డాక్టర్ మోహన్‌కుమార్ చేస్తున్న సేవలను ఎంతోమంది మెచ్చుకున్నారు. తన దగ్గరికి వచ్చే ధనవంతులైన రోగులను ఒప్పించి ఆసుపత్రిలో ప్రత్యేకమైన ఆర్థోపెడిక్ వార్డుకోసం ఒక భవనాన్ని నిర్మించారు. అతని వైద్యంతో కోలుకున్న వ్యక్తుల ధన సహాయంతో మంచి భవనంగా రూపొంది ఎంతోమందికి ఉపయోగపడుతోంది.

వైద్యరంగంపై జరిగిన వివిధ సెమినార్లకు కూడా ఆయన వీల్‌చైర్‌పై హాజరవుతుంటారు. ప్రతిరోజూ ఉదయం వార్డులో తిరిగి అందరు రోగులను కలుస్తుంటారు. ఎవరికి ఏ సలహాలు, సూచనలు కావల్సివచ్చినా వెంటవెంటనే అందిస్తుంటారు.



ప్రిస్క్రిప్షన్ రాస్తున్న డాక్టర్

వయసు మీద పడుతున్నా ఉత్సాహం తగ్గని వ్యక్తిత్వంతో, వైద్యవృత్తినే దైవంగా ప్రేమిస్తూ ముందుకు సాగిపోతున్నాడు.

* * *

ఊర్మిళ పూర్తిగా కోలుకుంది.

ఆ రోజు ఆసుపత్రి నుంచి డిస్చార్జి చేశారు.

డాక్టర్ మోహన్‌కుమార్ రాగానే కృతజ్ఞతలు చెప్పి వెళ్ళిపోదామని రాజేశ్వరరావు భార్యతో చెప్పాడు.

ఫీజులు చెల్లింపు, వార్డుబోయ్‌లకు సంతోషంగా డబ్బులు ఇచ్చి సామాన్లన్ని సర్దుకుని కూర్చున్నారు. ఇంటికి వెళ్లడానికి టాక్సీని కూడా మాట్లాడుకున్నారు.

తొందరగా తగ్గిపోతుందని, ఇంటికి వెళిపోగలమని ఆ దంపతులు అనుకోలేదు. డాక్టర్ మోహన్‌కుమార్ పర్యవేక్షణలో ప్రత్యేకంగా జరిగిన ట్రీట్‌మెంటుతో పూర్తిగా కోలుకున్నారు. దీంతో ఆయన దైవంలా వారికి అనిపిస్తున్నారు.

ఇంతలో డాక్టర్ గారి కారు ఆసుపత్రి ముందు ఆగింది.

సిబ్బంది వీల్‌చైర్‌ను తీసుకుని వెళ్లి కారు డోరు పక్క నిలిపారు. అతికష్టంతో మోహన్‌కుమార్‌ని దింపి కుర్చీలో కూర్చోబెట్టారు. అతనికి సహాయకంగా వచ్చిన అమ్మాయి వార్డుబోయ్ నుంచి వీల్‌చైర్ హ్యాండిల్సును అందుకుంది. కారు డ్రైవర్ కొన్ని ఫైళ్లున్న సంచిని వీల్‌చైర్‌కి తగిలించాడు.

ఆర్థోపెడిక్ వార్డువైపు కదిలింది.

దగ్గరికి రాగానే ఊర్మిళ, రాజేశ్వరరావు దంపతులు లేచి నిల్చుని నమస్కారం చేశారు. "మీ దయవల్ల తగ్గిపోయింది. ఈ రోజే ఇంటికి వెళ్ళిపోతున్నాం!" రాజేశ్వరరావు చెప్పాడు.

"చాలా సంతోషం!" మోహన్‌కుమార్ స్వరం చాలా తక్కువస్థాయిలో వినిపించింది.

"మీరు ఈ స్థితిలో ఉండి కూడా ఎంతోమందిని ఆరోగ్యవంతులుగా చేయాలని కృషి చేయడం నిజంగా అభినందనీయం. మీ మంచితనం దయార్ద్రహృదయం ఎంతోమందికి ఆదర్శంగా ఉంది. హాయిగా రెస్టు తీసుకోవలసిన వయసులో కూడా మీరు కష్టపడటం. రోగుల బాగుకోసం కృషి చేయడం మీ మంచితనానికి నిదర్శనం..." రాజేశ్వరరావు చెప్పుకుపోతున్నాడు.

"మీరు భగవంతుడు బాబూ! మీ రుణం జన్మ జన్మలకు తీర్చుకోలేం..." ఊర్మిళ కళ్లల్లో నీళ్లు.

వారి పరిస్థితిని చూసి డాక్టర్ మోహన్‌కుమార్ వీల్‌చైర్ చుట్టూ ఉన్న తన వాళ్లను సమీపంలో ఉన్న ఆర్థోపెడిక్ వార్డు సభ్యులను పరికించి చూశాడు.

వారు కూడా డాక్టర్ వైపు ఆరాధనగానే చూస్తున్నారు.

డాక్టర్ సరిగా మాట్లాడలేదు. నోటిలో మాటలు కూడా అస్పష్టంగా వస్తుంటాయి. అతని వద్ద సహాయకురాలిగా ఉన్న అమ్మాయి మాత్రం వాటిని గుర్తించి పక్కనున్నవారికి వివరిస్తుంది.

పరిస్థితిని చూసి డాక్టర్ మోహన్‌కుమార్ ఆ దంపతులవైపు చూస్తూ చెప్పారు. ఆ మాటలు అక్కడ వారికి సరిగా వినిపించలేదు. వినిపించిన వారికి అర్థం కాలేదు. వీల్‌చైర్ పట్టుకున్న అమ్మాయి. "నేను చేయవలసింది చేశాను. నా గొప్పతనం ఏమీ లేదు. అంతా ఆ భగవంతుని కృప... అంటున్నారు" అంది ఆ అమ్మాయి.

"భగవంతుడు ఎవరికీ కనిపించడు. ఎదురుగా కనిపిస్తూ మా ఊర్మిళను బతికించిన మీరే మాకు భగవంతుడితో సమానం. కుర్చీలోంచి లేవలేని స్థితిలో కూడా మీ ట్రీట్‌మెంటుతో మంచానికే అంకితం అయిపోవలసిన నా భార్య ఆరోగ్యంగా తిరగగలుగుతోంది. అందుకే దేవుడి పాదాలకు మొక్కాలను కుంటున్నాం..." రాజేశ్వరరావు మాటలు పూర్తికాకముందే ఊర్మిళ వంగి వీల్‌చైర్‌లో కదులని డాక్టర్ పాదాలకు భర్తతో కలిసి నమస్కరించింది.

ఆ దంపతుల్ని ఆశీర్వదించాలని అనుకున్నాడు. కానీ చేయి కదలలేదు. డాక్టర్ మనసులో భావాలను చదివిన ఆ అమ్మాయి మోహన్‌కుమార్ కుడిచేతిని ఎత్తి వారి తలపై పెట్టించింది. ★

టెన్నిస్ ఓ అందమైన ఆట!

ముదిగంటి సుజాతారెడ్డి

ఆదిత్యను స్కూలు బస్సు ఎక్కించి మాలిని మా ఇంటికి వచ్చింది. పనిలో పనిగా ఆ సమయంలోనే తోవలో వున్న మా ఇంటికి ఎప్పుడైనా ఇంట్లో పని లేనప్పుడు వస్తుంటుంది మాలిని.

"ఏం మాలినీ! చాయ్ తాగుతావా! అద్రక్ (అల్లం) వేసిన చాయ్ చేసాను" అన్నాన్నేను.

"అద్రక్ చాయ్ అంటె నాకు చాలా ఇష్టం ఆంటీ!" మాలినికి అద్రక్ చాయ్ కప్పులో పోసి ఇచ్చాను.

"ఇంత పెద్ద కప్పా! ఆంటీ!" మాలిని కండ్లన్నీ విప్పార్చి ఆశ్చర్యపోయింది.

"ఇప్పుడు పెద్ద పెద్ద కప్పులే ఫ్యాషన్ కద! మొన్నే కొన్నాను తీసుకో ఫర్వాలేదు. అద్రక్ చాయ్ ఆరోగ్యానికి మంచిది" అన్నాన్నేను.

"సరే! ఫ్యాషన్ అంటె నాకు గుర్తొచ్చింది ఆంటీ! ఇప్పుడు చిన్న పిల్లల్లో ఎవర్ని చూసినా టెన్నిస్ ఆడుతానంటున్నారు..." నవ్వింది మాలిని.

"ఏమైంది! సానియా మీర్జా జ్వరం ఆదిత్యక్కూడా తగిలిందా?"

"అవును ఆంటీ! క్రికెట్ బ్యాటు పక్కనపెట్టి ఇప్పుడు టెన్నిస్ ర్యాకెట్ పట్టుకుంటున్నాడు. టెన్నిస్ నేర్చుకోవటానికి వాళ్ళ స్కూలులో కోచింగ్ క్లాసులు మొదలయ్యాయట. వాటికి అటెండ్ అవుతున్నాడు" నేను నవ్వాను.

"కొంతకాలమైనా ఈ పిల్లలు సినిమా హీరోలను ఆరాధించటం మానుకొని సచిన్‌లను, సానియాలను ఆరాధిస్తున్నారు. వాళ్ళ అడుగుజాడల్లో నడువాలనుకుంటున్నారు. ఏమైనా సాధించాలనుకుంటున్నారు. సంతోషం! ఇట్లా చాలా రంగాల్లో సచిన్, సానియాలవంటి హీరోలు బయలుదేరితే ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందేమో!" అన్నాన్నేను.

"అవును ఆంటీ! మీరన్నది నిజం. ప్రేమ సినిమాలతో జబ్బుపడిన ఈ యువతను ఇటువంటి హీరోలే రక్షించాలె మరి వాళ్ళను!" ఆ మాటని ఏదో గుర్తుకువచ్చినదానిలా నవ్వింది మాలిని.

"ఎందుకు నవ్వుతున్నావు మాలినీ!" అడిగాన్నేను.

"అదికాదు ఆంటీ!... ఆ మధ్యన..." నవ్వుతూనే వుంది మాలిని

"అబ్బ! చెప్పినంక నవ్వు మాలినీ!"

"అదికాదు ఆంటీ! ఆ మధ్య మన హైదరాబాదుకు మార్టినా నవ్రతిలోవా వచ్చింది కద..."

"అవును వచ్చింది. చీరకట్టుకొని ఫోటోలు తీయించుకుంది. అందంగా కనపడింది ఆ చీరలో. ఆమె మన హైదరాబాదు రావటం, ఇక్కడివాళ్ళకు ఆమె ఆటను ప్రత్యక్షంగా చూసే అవకాశం దొరకటం గొప్ప విశేషమే! మా మామయ్య నవ్రతిలోవాను 'నవరత్నమ్మ' అని పిలుస్తుంటాడు..." నవ్వాన్నేను.

"మా మామయ్య ప్రతి పేరును భారతీయం చేస్తూంటాడు. మోనికా అని వుంటె "మాణిక్యమ్మ" అంటాడు. "య్యానీ అని వుంటె "అన్నమ్మ" అంటాడు. ఇట్లానే ప్రతీ పేరును..." పూర్తి చేయకుండానే నవ్వాన్నేను. మాలినీ కూడా నవ్వింది.

"ఆంటీ! ఇంటర్వ్యూలో నవ్రతిలోవా ఏమందో చదివారా మీరు".

"లేదు"

అన్నాన్నేను.

"టెన్నిస్ ఈజ్ వెరీ సెక్సీగేమ్ అంది. ఆమె అట్లా ఎందుకందో నాకర్థం కాలేదు. ఆమె అన్నట్లుగానే ఆడ ప్లేయర్లందరూ పొట్టిగా డ్రెస్సులు వేసుకొని ఆడుతారు. మగవాళ్ళు బాగానే నిండుగా డ్రెస్ వేసుకుంటారు. ఒంటిని కప్పుకుంటారు. కాని ఆడవాళ్ళే మరీ ఒంటిని ప్రదర్శిస్తూ పొట్టి పొట్టి స్కర్ట్‌లు, టీషర్టులు వేసుకుంటారు!" అంది మాలినీ.

"ఏమో! మాలినీ! అది అందరికీ అర్థం కాని ప్రశ్నే. ఆడవాళ్ళకు డ్రెస్ చేసుకోవటమంటె ఇష్టం.

కాని ఈ విధంగా పొట్టి పొట్టి డ్రెస్సులు వేసుకోవటం ఎందుకో తెలియదు!" చిరునవ్వు నవ్వాన్నేను.

"అందుకే అట్లా టెన్నిస్ ఈజ్ సెక్సీగేమ్" అన్నదేమో నవ్రతిలోవా!" తన సందేహం ప్రకటించింది మాలిని. నేను మాలినిని సాలోచనగా చూశాను.

"టెన్నిస్ ఆట పదకొండు పన్నెండు శతాబ్దాల్లో ఫ్రాన్స్‌లో మొదలయిందంటారు. ఫ్రెంచ్ పదం 'టెనెజ్' నుంచే 'టెన్నిస్' అనే పేరు వచ్చిందంట! ఫ్రెంచ్‌లో 'టెనెజ్' అంటే "దీన్ని అందుకో" అని అర్థం. మొదట్లో బంతిని అరచేతులతో కొడుతూ ఈ ఆట మొదలయిందట.

మొదట్లో ఫ్రాన్స్‌లో క్రిస్టియన్ ఫాదర్స్ తమ ఆశ్రమాల గోడలకు బంతిని అరచేతితో కొడ్తూ ఆడే వాళ్ళట. క్రమంగా ఆ ఆటను అందరూ ఆడటం మొదలైంది. అరచేతుల స్థానంలో ఆ ఆకారంలోవుంటె "ర్యాకెట్"లు వచ్చాయి. ఒకరు బంతిని ర్యాకెట్‌తో కొడ్తె ఎదుటివాళ్ళు దాన్ని తమ చేతిలోని ర్యాకెట్‌తో అందుకొని మళ్ళా కొడ్తారు. అట్లా దీన్ని బంతి అందుకో అనే అర్థమున్న 'టెనెజ్' ఫ్రెంచ్ పదమే ఈ ఆటకు పేరుగా స్థిరపడిపోయింది. ఏదియేమైనా టెన్నిస్ ఆట చాలా కాలంవరకు ఉన్నత కుటుంబాల వాళ్ళు ఫ్యాషన్‌గా ఆడే ఆటగా వుండేది. టెన్నిస్ ఆడటమంటె పై వర్గం వాళ్ళని... నాగరికతకు చిహ్నంగా భావింపబడేది. తెల్లని టీషర్ట్, షార్ట్, తెల్లని షూస్ వేసుకొని స్టైల్‌గా టెన్నిస్ ఆడటానికి వెళ్ళేవాళ్ళు. సరే! ఇప్పుడు ఆ ఆటను అందరూ ఆడుతున్నారు. అభిరుచి వున్నవాళ్ళు ఆ ఆటలో ప్రావీణ్యాన్ని సంపాదించటానికి అవకాశాలు కూడా వున్నాయి. మన సానియా కూడా దుబాయి ఓపెన్‌లోనూ జోరుగా ఆడుతూ వుంది!" అన్నాన్నేను.

"సరే! ఆంటీ! మీరు టెన్నిస్ చరిత్రంతా చెప్పారు బాగానే వుంది. కాని టెన్నిస్‌ను సెక్సీగేమ్ అని నవ్రతిలోవా అనటంలో అర్థం ఏమిటి!" అంది మాలినీ అసహనంగా.

చిరునవ్వు నవ్వాన్నేను.

"అదికాదు మాలినీ! అమెరికా వాళ్ళు ప్రతిదాన్ని సెక్సీ అంటారు. స్పూన్ సెక్సీగా వుంది. కలర్ సెక్సీగా వుంది అని అంటారు. సెక్సీ అంటె వాళ్ళ భాషలో అందమని కొత్త అర్థం కాబోలు. ఈ కుర్చీ చాలా అందంగా వుంది కదూ అనటానికి ఈ కుర్చీ సెక్సీగా వుంది కదూ అంటారు. ఆ అర్థంలో "టెన్నిస్ ఈజ్ బ్యూటిఫుల్ గేమ్" అని నవ్రాతిలోవా మాటలకు అర్థం చెప్పుకోవాలేమో!" అన్నాన్నేను.

"అదా అర్థం!" అర్థమయ్యిందానిలా ఆనందంగా నవ్వింది మాలిని. ☆

అద్దెకు బట్టతల

"ఇసుకపిండి తైలంబు తీయవచ్చు... కోరి బట్టతలపై వెంట్రుకలు మొలిపించగ వచ్చు" అని రాగాలు తీసినచో ఎవ్వరైనా ఒప్పుకుందురేమో! కానీ పూణేలోని ప్రతీక్ పాటిల్ మాత్రం ఛస్తే ఒప్పుకోడుకాక ఒప్పుకోడు. ఇరవయ్యొక్క ఏళ్ళకే తనకు బట్టతల వచ్చిందేవిటా అని ఇసుమంత బాధపడలేదతగాడు. పైపెచ్చు తన బట్టతలను అడ్వర్‌టైజ్‌మెంట్‌ల కోసం అద్దెకిస్తానని ప్రకటించాడు. 30రోజుల కాలపరిమితితో తన బట్టతల అద్దెకిచ్చెదనని డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. బాజీ. కామ్ ద్వారా కూడా ఉద్ఘోషిస్తున్నాడు. ఆ వెబ్‌సైట్‌లో తననుతాను థియేటర్ల వద్ద, రెస్టారెంట్ల వద్ద, కాలేజీ కాంపస్‌ల వద్ద వేళ్లాడే ఓ సామాజిక ప్రాణిగా వర్ణించుకున్నాడు. ఏ వ్యాపారసంస్థయినా తన బట్టతలపై ప్రకటనలు గుప్పించుకోవచ్చంటున్నాడు. కాప్పోతే నెలరోజులకు గాను లక్షరూపాయల అద్దె అడుగుతున్నాడు అంతే!

డబ్బంటే చేదా మరి!



తమిళనాట కోయంబత్తూరులో ఉన్న రమేష్ కుమార్‌ను 'ఎన్న తంబీ తినడానికి నీకేదంటే రొంబ ఇస్టం' అనడగండి చూద్దాం. ఏ ఇడ్లీ-సాంబారనుకున్నారో తప్పులో కాలేసినట్లే. మన గురుడు బతికేఉన్న బొద్దింకలను బహు ఇష్టంగా తింటానంటాడు. మనం ఔరా అని నోరెళ్లబెట్టి మూసుకునే లోపలే, ఒకేఒక్క నిముషంలో యాభై బొద్దింకల్ని తిని బ్రేవ్‌మనాలని తన కోరిక అంటాడు. ఆ విధాన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ బుక్‌లో ఎక్కాలని రమేష్ కుమార్ ఉబలాటం. ఛానళ్ళవారు కూడా పందేల డబ్బాశ మస్తుగా పెడుతుంటే ఇలాంటి తిండి తీపిగా కాక చేదుగా, యాక్‌థూ...గా ఎందుకనిపిస్తుంది చెప్పండి!!!

రోబో రోబో డ్యాన్సరోబో

సౌత్ కొరియా అడ్వాన్స్‌డ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ వారు ఇదుగో డ్యాన్సింగ్ రోబోగాణ్ణి తయారుచేశారు. వాడిక ఒకటే గెంతులు. మనలో ఒకడిగా "వాడూవీడూ...వీడేవాడు" అని సంబోధించకతప్పదు మరి. ఎందుకంటే ఈ రోబో మామూలు మిషన్ మాత్రమేకాదు. రోబోమానవుడుగా రూపొందించారుట. 125సెం.మీల ఎత్తు, 55 కేజీల బరువున్న ఈ రోబోమానవ్ డ్యాన్స్‌చేయడమే కాదు పేకాడి పెడతాడంట కూడా.



కళ్లను జాగ్రత్తగా సంరక్షించడమెలా

కళ్ళు చాలా సున్నితమైన అవయవాలు. చాలా జాగ్రత్తగా వీటిని కాపాడుకోవాలి. కంటి ఇన్ఫెక్షన్స్ చాలా త్వరగా వ్యాపిస్తాయి.

కళ్ళను శుభ్రమైన నీటితో కడుక్కోవాలి. పడుకోబోయే ముందు ఇలా చేస్తే రోజంతా పేరుకున్న దుమ్ము, ధూళి బయటకు వచ్చేస్తుంది.

ఈ నెల 1 నుంచి 7 వరకూ అంధత్వ నివారణా వారం

కళ్ళు తుడుచుకోవడానికెప్పుడూ శుభ్రమైన బట్టనే ఉపయోగించాలి. చీరలు, ధోవతులు, చొక్కా చేతుల్ని, కళ్లు తుడుచుకోవడానికి ఉపయోగించగూడదు. ఇలా చేస్తే ట్రకోమా అనే వ్యాధి, కండ్ల కలక త్వరగా వ్యాపిస్తాయి.

ప్రతి ఒక్కరూ కళ్ళు తుడుచుకోవడానికి ప్రత్యేకమైన గుడ్డ, టవల్ లేక రుమాలును ఉపయోగించాలి. ఒక కంటికి ఇన్ఫెక్షన్ వస్తే రెండు కళ్ళకు వేర్వేరు రుమాళ్ళను ఉపయోగించాలి.

కాటుకగాని, సుర్మాగాని పెట్టేటప్పుడు ఒకే వేలితో అందరికీ పెట్టగూడదు. కాటుక పెట్టాక భరిణిలో దుమ్ము పడకుండా మూత పెట్టాలి.

కళ్ళకు ఏ ఇన్ఫెక్షన్ వచ్చినా హెల్త్‌వర్కర్‌కు చూపించాలి. వీధుల్లో రోడ్డు ప్రక్కన మందుల్ని వాడకూడదు. ఇవి వ్యాధిని తగ్గించకపోగా, కంటిని నాశనంచేసి గ్రుడ్డితనాన్ని కలిగిస్తాయి.

తోటకూర, బచ్చలి, మునగాకులాంటి ఆకుకూరల్ని, బొప్పాయి, మామిడి లాంటి పండ్లను ఎక్కువ తింటే మంచిది. వీటిలో వుండే విటమిన్ 'ఎ' కంటికి చాలా మంచిది. దీనివల్ల 'రేచీకటి' నివారింపబడుతుంది.

ప్రమాదకరమైన లక్షణాలు

మన శరీరావయవాలన్నిటిలోనూ కళ్లు ప్రమాదకరమైనవి, సున్నితమైనవి. చాలా జాగరూకతతో వీటిని కాపాడుకోవాలి. ఈ క్రింది ప్రమాదకర లక్షణాలు కనపడగానే వైద్యుని సంప్రదించాలి.

❖ కనుగుడ్డును చీల్చే లేక కోసే గాయం ఏదయినాసరే.

❖ నల్లగుడ్డుపై వుండే సన్నటిపొర (కార్నియా) మీద బూడిద రంగు మచ్చ, చుట్టూ వున్న తెల్లగుడ్డు ఎర్రబడడం (కార్నియల్ అల్సర్) మచ్చ దగ్గర

డెంటల్ కేర్ క్విజ్ - 1



నిర్వహణ: డా॥ కె.ఎల్.వి. ప్రసాద్, హన్మకొండ

1. దంతాలు అంటే...

అ) నమలడానికి ఉపయోగపడే దవడ భాగాలు

ఆ) కొరకడానికి ఉపయోగపడే దవడ భాగాలు

ఇ) చీల్చడానికి ఉపయోగపడే దవడ భాగాలు

ఈ) పైన చెప్పినవన్నీ

2. దంతాలు...

అ) ఆకర్షణీయంగా కన్పించడానికి ఉపయోగం

ఆ) ఆహారపదార్థాలు నమలడానికి ఉపయోగం

ఇ) స్వచ్ఛమైన పద ఉచ్ఛారణకు ఉపయోగం

ఈ) పైన చెప్పినవన్నీ

3. మనలో దంతాలు...

అ) ఒకేసారి వస్తాయి

ఆ) రెండుసార్లు వస్తాయి

ఇ) మూడుసార్లు వస్తాయి

ఈ) నాలుగుసార్లు వస్తాయి

4. 'పాలపళ్ళ'ను ఇలా పిలుస్తారు.

అ) క్షీర దంతాలు

ఆ) డెసిడ్యుయస్ టీత్

ఇ) టెంపరరీ టీత్

ఈ) పైన చెప్పినవన్నీ

5. పాలపళ్ళ మొత్తం సంఖ్య

అ) 16 ఆ) 19

ఇ) 20 ఈ) 25

6. పాలపళ్ళ జీవితకాలం

అ) తాత్కాలికం ఆ) జీవితాంతం

ఇ) పది సంవత్సరాలు ఈ) పన్నెండు సంవత్సరాలు

7. పాలపళ్ళ రాకడ - వయస్సు

అ) ఆరు నుంచి ఏడు నెలలు

ఆ) ఏడు నుంచి ఎనిమిది నెలలు

ఇ) ఎనిమిది నుంచి తొమ్మిది నెలలు

ఈ) తొమ్మిది నుంచి పది నెలలు

8. 'పాలపళ్ళు' రాలిపోయే వయస్సు

అ) ఆరు సంవత్సరాల వయస్సు నుంచి

ఆ) పది సంవత్సరాల వయస్సు నుంచి

ఇ) పన్నెండు సంవత్సరాల వయస్సు నుంచి

ఈ) పదహారు సంవత్సరాల వయస్సు నుంచి

9. పుట్టుకతోనే వచ్చే పన్నును ఈ విధంగా పిలుస్తారు.

అ) ప్రీ-నేటల్ టూత్ ఆ) పోస్ట్ -నేటల్ టూత్

ఇ) నేటల్ టూత్ ఈ) పైమూడూ కరెక్ట్

10. పాలపళ్ళు - స్థిరదంతాల కంటే

అ) పెద్దగా వుంటాయి ఆ) చిన్నగా వుంటాయి.

ఇ) గుండ్రంగా వుంటాయి ఈ) చదరంగా వుంటాయి.

జవాబులు:
1) ఈ 2) ఈ 3) అ 4) ఆ
5) ఇ
6) అ 7) ఆ 8) అ 9) అ
10) ఆ

చాలా నొప్పి పుట్టడం.

❖ కంటి లోపలి భాగంలో విపరీతమైన నొప్పి (బహుశా "ఇరైటిస్" లేక 'గ్లకోమా' అయివుండొచ్చు).

❖ కంటిలోగాని, తలలోగాని నొప్పి వున్నప్పుడు కనుపాప సైజులో తేడా

❖ రెండు కంటిపాపల సైజులో తేడా వుంటే అది మెదడు దెబ్బతినడంవల్ల, పక్షవాతంవల్ల, కంటికి దెబ్బతగలడంవల్ల, "గ్లకోమా" లేక "ఇరైటిస్" అనే కంటి వ్యాధులవల్ల అవవచ్చు (సహజంగానే కొంత వరకు రెండు కనుపాపల సైజుల్లో తేడా వుండొచ్చు).

❖ ఒక కంటిలోగాని, రెండు కళ్ళలోగాని, దృష్టి మందగిస్తున్నప్పుడు,

❖ ఐదారు రోజులుగా ఏంటీబయాటిక్ ఆయింట్‌మెంట్ పెట్టినప్పటికీ కంటి ఇన్ఫెక్షన్ లేక కంటి ఎరుపు తగ్గకపోతే

కంటికి గాయాలు

కనుగుడ్డుకే గాయం తగిలినా దృష్టిని కోల్పోయే అవకాశం వుంది. కనుక ప్రమాదమయిందిగానే పరిగణించాలి.

కార్నియా (కనుపాపను, నల్ల గుడ్డును కప్పే పలుచని పొర) మీద చిన్న గాయమయినా, జాగ్రత్త వహించకపోతే ఇన్ఫెక్షన్ వచ్చి దృష్టిని కోల్పోయే ప్రమాదముంది.

కనుగుడ్డుకు తగిలిన దెబ్బ తెల్లపొర లోపల ఉన్న నల్లపొరను చేరేంత లోతుగా వుంటే మరీ ప్రమాదం.

ఎవరైనా కనుగుడ్డు మీద బలంగా పిడికిలితో గుద్దితే లోపల రక్తం చిమ్మి చాలా ప్రమాదకరంగా పరిణమిస్తుంది. కొన్ని రోజులు పోయాక ఆకస్మాత్తుగా నొప్పి తీవ్రమయితే మరీ ప్రమాదం. ఎందుకంటే ఇది అకస్మాత్తుగా వచ్చే 'గ్లకోమా' లక్షణం.

కంటి దెబ్బలకు ఇతర కారణాలు

'కర్రాబిళ్ళా' ఆట కూడా చాలా ప్రమాదం. రెండు చివరలూ మొనతేలి వుండే కర్ర కంటికి తగిలితే పెద్ద గాయమవుతుంది.

రసాయనిక పదార్థాల్ని అజాగ్రత్తగా వాడితే కూడా కళ్ళకు దెబ్బతగులుతుంది.

మొరటు దెబ్బలు ఉదా:- పడికిలితో కంటిమీద కొట్టడం.

బాణాసంచా కాల్చేటప్పుడు నిర్లక్ష్యంగా వుంటే కంటికి దెబ్బతగిలి శాశ్వతంగా దృష్టిని కోల్పోతారు.

విల్లంబులవల్ల కూడా, నిర్లక్ష్యంగా బాణాన్ని వేస్తే కంటికి దెబ్బ తగిలి శాశ్వతంగా దృష్టి పోతుంది.

వెల్డింగ్ చేసేప్పుడు ప్రత్యేకమైన నల్లకళ్ళద్దాలతో కళ్ళను కాపాడుకోకపోతే నిప్పురవ్వలు కంట్లో ప్రవేశించి కంటిచూపు పోగొడతాయి.

చికిత్స

దెబ్బతగిలాక రోగి చూపు మామూలుగానే వుంటే యాంటీబయాటిక్ ఆయింట్‌మెంట్‌ను కంట్లో పెట్టాలి. మెత్తటి, మందపాటి బాండేజిని కట్టాలి. ఒకటి, రెండు రోజుల్లో కన్ను బాగవకపోతే వైద్య సహాయం పొందాలి.

దెబ్బ తగిలిన కంటిచూపు మందగించి గాయం లోతుగా ఉంటే లేక కంటి లోపల రక్తం చిమ్మితే కంటికి శుభ్రమైన బాండేజిని కట్టి వెంటనే డాక్టరు దగ్గరకు వెళ్ళాలి.

ముళ్ళు, కర్రపుల్లలు లాంటివి కంట్లో గుచ్చుకుంటే వాటిని తియ్యడానికి ప్రయత్నించకుండా వెంటనే డాక్టరు దగ్గరకెళ్ళాలి.

గాయాన్ని నివారించుట

వంటచేసే సమయంలో మంటకు దూరంగా కూర్చోవాలి. వెల్డింగ్ చూసేటప్పుడు ప్రత్యేకమైన నల్ల కళ్ళద్దాల్ని ఉపయోగించాలి.

రసాయనిక పదార్థాల్ని ముట్టుకున్నాక చేతుల్ని బాగా శుభ్రం చేసుకోవాలి.

పిల్లలు ఆడుకునే ప్రదేశాల్లో వున్న చెట్లకు క్రిందకు వేలాడే కొమ్మల్ని నరికేస్తే అవి పొరపాటున కళ్ళకు తగిలే ప్రమాదం తప్పుతుంది.

కంట్లో నలుసును తీసే విధానం

కంట్లో శుభ్రమైన నీటిని ధారగా పొయ్యడం ద్వారా, శుభ్రమైన బట్టతో లేక తడి దూదితో కనుకొలకుల్ని తుడిచి కంట్లో నలకను తీసెయ్యొచ్చు.

పై రెప్ప కింద నలుసు ఉంటే ఒక సన్నటి కర్రమీదకు రెప్పను తిప్పిచూడాలి.

సామాన్యంగా నలుసు కనురెప్ప అంచు సమీపంలో వుంటుంది. దానిని శుభ్రమైన బట్టతో తియ్యవచ్చు.

సులభంగా నలుసు తియ్యలేకపోతే యాంటీబయాటిక్ ఆయింట్‌మెంట్ పెట్టి, బాండేజికట్టి, డాక్టరును సంప్రదించాలి.

పై విధంగా కంటి విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా కంటి చూపును చక్కగా కాపాడుకోగలుగుతాము. కంటి విషయంలో ఏమాత్రం అశ్రద్ధ తగదు.

★



మంచి ప్రయత్నం

అసామాన్య విశాఖలో
"విశాఖమాన్యులు"
రచన: మోదు రాజేశ్వరరావు
వెల: రూ. 150/-
ప్రతులకు: సత్యమూర్తి చారిటబుల్ ట్రస్ట్, శివాలయంవీధి, మిథిలాపురి కాలని,
విశాఖపట్టణం - 530041

ఇది విశాఖ జిల్లా సాంస్కృతిక, రాజకీయ, సాహితీ కళారంగాలలో ప్రఖ్యాతులైన ప్రతిభావంతుల జీవిత విశేషాలతో వెలువడిన వ్యాస సంకలనం. 133 మంది ప్రసిద్ధుల జీవన చిత్రణలున్న ఈ సంకలనానికి కావలసిన సమాచారం కోసం రచయిత మోదు రాజేశ్వరరావు మూడు సంవత్సరాలు శ్రమించారు. పురిపండా అప్పలస్వామి, సి.వై. చింతామణి, సి.ఆర్.రెడ్డి, దివాకర్ల, రావిశాస్త్రి, కాళీపట్నం రామారావు, ఆరుద్ర, భరాగో వంటి నిష్ణాతుల పరిచయాలతో కూడిన ఈ పుస్తకం మంచి సంకలనం గ్రంథరూపంలో తీసుకువస్తున్నపుడు తగినంత శ్రద్ధ తీసుకోలేదనిపిస్తుంది. చాలా సందర్భాలలో ఒకే వాక్యంలో పునరుక్తులు కనిపిస్తాయి. ఏకంగా టైటిల్‌లోనే అది కనిపిస్తుంది. "అసామాన్య విశాఖలో విశాఖ మాన్యులు" బదులు "విశాఖ మాన్యులు" అనే టైటిల్ ఒక్కటే సరిపోయేది.

అచ్చు తప్పులు, తేదీలు తారుమారవ్వటం లాంటివి దొర్లకుండా ఉండాల్సింది. "పరవస్తు వెంకటరంగాచార్యులు" వ్యాసంలోని బొమ్మకింద ఆయన జీవిత కాలాలను 1882-1900 గానూ, విషయసూచికలో 1822-1990 గానూ, వ్యాసంలో1820-1900గానూ ఉంది. అదే విధంగా అబ్బూరి వ్యాసంలో ఆయన పుట్టింది 1896 లోనని, ఫొటో కింద 1860గానూ కనిపిస్తుంది. వీటిలో ఏది నిజమో అర్థం కాదు.

మహాకవి శ్రీశ్రీ గురించి వ్రాసిన వ్యాసంలో ఆయన 1959లో సినిమాల్లోకి వచ్చారని వ్రాసారు. కానీ ఆయన 1950లో "ఆహుతి" అనే డబ్బింగ్ సినిమాకు రచయితగా పనిచేశారనే విషయం రచయిత గమనించాలి. 1910 ఏప్రిల్ 30న పుట్టిన శ్రీశ్రీ 1918లోనే నవల రాశారనడం కూడా సరికాదు.

చాలాచోట్ల ప్రూఫ్ రీడింగ్ సరిగ్గా చూడలేదనడానికి 153వ పేజీలోని చివరి పంక్తులు నిదర్శనాలు. వాక్య నిర్మాణంలో సరైన జాగ్రత్తలు తీసుకోవాల్సింది. కొన్ని వాక్యాల అర్థమే మారిపోయింది.

ఒక మంచి పుస్తకం తప్పుల తడకగా తయారైంది అని పాఠకులు బాధ తప్పితే ఈ పుస్తకప్రచురణ ఓ మంచి ప్రయత్నం. నిష్ణాతుల పరిచయాలతో కూడిన ఈ పుస్తకం మంచి రెఫరెన్స్ పుస్తకంగా అందరికీ ఉపయోగపడుతుంది. ఇలాంటి గ్రంథాలు ఇతర జిల్లాల్లో కూడా రావలసిన అవసరం ఎంతైనా ఉంది.

-డి. నరసింహులు

సామాన్యుల గుండెచప్పుడు "రెప్పల చప్పుడు"

భావాల పరంపర మొదళ్లను తొలిచి నప్పుడల్లా ఓ నూతన ప్రక్రియ ఆరంభమవడం తెలుగు సాహిత్యానికి కొత్తేమీకాదు. ట్రాంబండిలో ప్రయాణిస్తూ నండూరివారి గొంతులో కొట్టుమిట్టాడిన భావాలు ఎంకి పాటలుగా వచ్చి ఓ నూతన ఒరవడిని సృష్టించాయి. అదే క్రమంలో తెలుగు సాహిత్యం అనేకానేక ప్రక్రియలకు భూమిక అయ్యింది. మినీకవిత్వం, హైకూ వంటివి ఓ వరదలా వచ్చాయి. "నావీ-నీవి మనందరివి" అనే అర్థంలో డా॥ యన్ గోపి సృష్టించిన 'నానీ' ఈనాడు అనేకానేక భావాల వ్యక్తీకరణకు అనువైనదిగా ఉందనడానికి ఆ క్రమంలో వచ్చిన యస్.ఆర్ భల్లం "గూడు వదిలిన గువ్వలు" సోమేపల్లి వెంకటసుబ్బయ్య 'లోయలోమనిషి' నిదర్శనంగా నిలిచాయి. నానీ కవితా సంకలనాలు పాఠకుల్ని సైతం ఆకర్షించడంతో నేటి నూతన ,యువకవుల్లో వీటిపట్ల ఆసక్తి కల్గిందనడంలో సందేహంలేదు. ఈ విషయాన్ని ఎరిగిన సోమేపల్లి "రెప్పల చప్పుడు" పేరుతో నానీలను పాఠకుల కందించారు. ఇది ఈ కవికి నాల్గవ సంపుటి.

"కదులుతున్న/ కాలనీలా.../ రాత్రిపూటనడిచే/ రైలుబండి అని చెప్పడంలో పాఠకుని మనోఫలకంపై పల్లెవాసుల వలననీ, కదిలే రైలుపెట్టెతో పోల్చి ఏకకాలంల్లో రెండింటినీ చిత్రించిన నేర్పు కన్పిస్తుంది. కాశ్మీర్ ఆపిల్ అంటే ఎవరికైనా గుర్తొచ్చేది దాని మధురమే. కానీ సోమేపల్లి మాత్రం రెండవ పార్శ్వాన్ని పాఠకునికి అందించడంలో నిశితమైన దృష్టి, నిబద్ధత, నిజాయితీ కన్పిస్తుంది. **"కొరికి చూద్దునుగదా/ గడ్డకట్టిన/ నెత్తురు** అనడంలో నాది, నీదీ, కాకుండా 'మనది' ఉంది. ఓ ఉద్విగ్నం, ఓ బతుకుపోరాటం, అదృశ్యమవుతున్న శాంతి, దానిపట్ల ఆందోళన ఉంది.

ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకర, భయంకరమైన వ్యాధి నల్గొండజిల్లాలో 'ఫ్లోరోసిస్' పేరుతో రాజ్యమేలుతున్న స్థితిని సోమేపల్లి చెప్పినతీరు. **ఆ నీళ్ళు/ తాగితే అంతే.../ కాళ్ళూ చేతులేకాదు/ బతుకూ వంకరే** పాఠకుల హృదయాల్ని ద్రవింపజేయకమానదు.

కవి కాంచని చోటంటూ ఉంటుందా? ఉండదనే చెప్పాలి. **ఆ క్రమంలో.../చమురు క్షేత్రంపై/ నెత్తురు మరకా...?** కొన్నాళ్ళకు అదే నూనె కాబోలు పాఠకుల్ని ఒక్కసారిగా అమెరికా నరహంతక, కిరాతక చర్యలకి ప్రయోగశాలగా మారిన ఇరాక్ దగ్గరకి తీసుకుపోతాడు. సోమేపల్లి ఈ నానీల్లో జీవితాన్ని చిత్రించారు. కష్టజీవికి అటూ ఇటూ ఉన్నోడే. 'కవి' అన్న శ్రీశ్రీ మాటలకి **గొంతు/ పచ్చి నిజాలు మాట్లాడుతుందా?/** అయితే/ ఖచ్చితంగా కాలుతున్న పేగే అన్న కవి వాక్యాలు సజీవ సాక్ష్యం. "రెప్పల చప్పుడు" నానీల్లో కవి నిశిత పరిశీలన, సమస్యల్ని చిత్రించిన తీరు, విషయాన్ని వ్యక్తం చేసే నేర్పు కన్పిస్తుంది. కాకపోతే 'సోమేపల్లి' గత సంపుటాలు ముఖ్యంగా 'తొలకరి చినుకులు' చదివిన పాఠకుడు కొంత నిరుత్సాహపడతాడు. కొన్నిటిలో గాఢత లేకపోవడం, నానీ సహజత్వాన్ని పల్చనచేయడం వంటి వాటిపై పాఠకుడు కంప్లయింట్ చేస్తాడు. ఏది ఏమైనా 'నానీ'ల సువాసనల్ని తెలుగు సాహితీ క్షేత్రంపై గుభాళింపజేస్తూ సోమేపల్లి తన కలం పదును తగ్గకుండా తాజా దృశ్యాల్ని అందిస్తారని ఆశిద్దాం.

- సైదుల ఐనాల



రెప్పచప్పుడు
సోమేపల్లి వెంకటసుబ్బయ్య
వెల: రూ.25/-
పేజీలు: 34
ప్రతులకు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్

స్వీకారం

నాగలకట్ట సుద్దులు
శాంతి నారాయణ
వెల: రూ.100/-
పేజీలు: 213
ప్రతులకు:
విశాలాంధ్ర బుక్ హౌస్
అన్ని బ్రాంచీలు
హైదరాబాద్

కవితాక్షరం
బద్ది నాగేశ్వరరావు
వెల: రూ.25/-
పేజీలు: 64
ప్రతులకు:
విశాలాంధ్ర బుక్ హౌస్
హైదరాబాద్



దాన సంస్కృతి పరిరక్షణ
కాట్రగడ్డ బసవపున్నయ్య
వెల: రూ. 20/-
పేజీలు: 62

ఇటీవల పదిహేను రోజులపాటు చైనాని సందర్శించిన దసపల్లా గ్రూప్ హోటళ్ల మేనేజింగ్ డైరెక్టర్ ఎం.రాఘవేంద్రరావు యాత్రానుభూతి

'చైనా అభివృద్ధి ఆశ్చర్యపర్చింది'

బీజింగ్‌లో హోలీ టెంపుల్

ఎం. రాఘువేంద్రరావు

కష్టపడి పనిచేయడం చైనా ప్రజల నైజం. పొద్దున్నే నిద్రలేస్తారు. దాదాపు ప్రతి ఒక్కరూ చైనా సంప్రదాయ వ్యాయామం చేస్తారు (మన దేశంలో యోగా వంటిది). ఎక్కువ మంది రోడ్లపై వాకింగ్ చేస్తూ కనిపిస్తారు. ఉదయం ఆరు గంటలకే బ్రేక్ ఫాస్ట్ అయిపోతుంది. వెంటనే పనుల్లోకి వెళ్లిపోతారు. ఉదయం 11 గంటలకే లంచ్ అయిపోతుంది. సాయంత్రం 6 గంటలకు డిన్నర్ పూర్తవుతుంది. డిన్నర్ తరువాత కూడా వారు వివిధ పనుల్లో మునిగిపోతారు.

వివాహ వ్యవస్థ

పెద్దలు కుదిర్చిన వివాహాలే ఎక్కువగా ఉంటాయి. వరకట్నం లేదు. ఒక బిడ్డకే అనుమతి ఉంది. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో.. భార్యాభర్తల్లో ఎవరైనా చనిపోయి, మరో వివాహం చేసుకున్నప్పుడు మాత్రమే రెండో బిడ్డను కనేందుకు అనుమతిస్తారు. అంతరించిపోతున్న కొన్ని ప్రత్యేక జాతులకు కూడా మినహాయింపు ఉంది. వృద్ధాప్యంలో తల్లిదండ్రుల్ని పిల్లలు చూడకపోతే ప్రభుత్వం వారి బాధ్యత తీసుకుంటుంది. పిల్లల నుంచి వారి పోషణకు డబ్బు వసూలుచేస్తుంది.

రవాణా వ్యవస్థ

పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ చాలా చౌక. టూ వీలర్, త్రీ వీలర్స్ ఎక్కడా కనిపించవు. కాలుష్యం పెరుగుతుందన్న ఉద్దేశంతో వీటిని అనుమతించలేదు. పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ప్రజలందరికీ అందుబాటులో ఉంటుంది. లోకల్ రైళ్లు ఉంటాయి. ఫోర్ వీలర్స్ తిరుగుతాయి. ఓక్స్‌వ్యాగన్ కార్లలో సైతం ఇక్కడి మన ఆటోల కంటే తక్కువ ధరకే ప్రయాణం చేయొచ్చు. డీజిల్, పెట్రోల్ ధర లీటర్ 3.5 యువాన్‌లు. (రూ.16.80పై) ఎక్కువ మంది సైకిళ్లను ఉపయోగిస్తారు.

చైనాలో పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలను ప్రభుత్వం అభివృద్ధిచేసింది. విశాలమైన రోడ్లు కనిసిస్తాయి. సబ్‌వేలు, ఫ్లయ్‌ఓవర్లు పెద్ద ఎత్తున నిర్మించారు. బహుళ అంతస్థులు కనిపిస్తాయి. బీజింగ్ 160 చదరపు కిలోమీటర్లలో విస్తరించి ఉంది. ఎక్కడా ట్రాఫిక్ జామ్‌లు ఉండవు. రోడ్ల పక్క సైప్రస్, పైన్ చెట్లు కనిపిస్తాయి. రోడ్లపై ఎక్కడా చెత్త కనిపించదు. రాత్రి సమయంలో రోడ్లు శుభ్రపరుస్తారు.

చైనాకి పెద్ద సంఖ్యలో పర్యాటకులు వస్తున్నారు. బీజింగ్ నగరానికి ఏడాదికి సుమారు 60 లక్షల మంది పర్యాటకులు వస్తున్నారని అంచనా. ప్రపంచపు ఏడు వింతల్లో ఒకటైన 'గ్రేట్ వాల్ ఆఫ్ చైనా' బీజింగ్‌లోనే ఉంది. సుమారు వెయ్యేళ్ల క్రితం దీన్ని నిర్మించారు. ఇది అతిపెద్ద టూరిస్ట్ ఎట్రాక్షన్. బీజింగ్‌లోనే 40 హెక్టార్లలో 'టెంపుల్ ఆఫ్ హెవెన్' ఉంది. 70 హెక్టార్లలో విస్తరించిన 'ది కింగ్స్ టూంబ్స్' మరో టూరిస్ట్ ఎట్రాక్షన్. మింగ్స్ కాలంలో దీన్ని నిర్మించారు. బీజింగ్‌లోనే 82 హెక్టార్లలో ఉన్న 'ది ఫర్‌బిడెన్ సిటీ' మరో టూరిస్ట్ ఎట్రాక్షన్. 'లాస్ట్ ఎంపరర్' చిత్రంలో దీన్ని చూడవచ్చు. 300 హెక్టార్లలో 'సమ్మర్ ప్యాలెస్' నిర్మించారు. 750 మీటర్ల పొడవైన కారిడార్ ఉంటుంది. బీజింగ్ నగరంలో మూడు ఇండియన్ రెస్టారెంట్లు ఉన్నాయి. బీజింగ్ మ్యూజియంలో మావో భౌతికకాయాన్ని భద్రపరిచారు. చైనాలో అత్యధికులు ఏడాదిలో కనీసం రెండుసార్లు మావో భౌతికకాయాన్ని సందర్శిస్తారు. పురాతన నగరమైన బీజింగ్‌లో విశాలమైన రోడ్లు, బహుళ అంతస్తులు అబ్బురపరిచాయి.

క్సియాన్ నగరం పారిశ్రామికంగా, పర్యాటకంగా ఎంతో అభివృద్ధి చెందింది. అన్ని రకాల పరిశ్రమలు ఈ నగరంలో ఉన్నాయి. 700 ఏళ్ల క్రితంనాటి బుద్ధుని విగ్రహం ఇక్కడ ఉంది. 1304లో మనదేశం నుంచి దీన్ని చైనా తీసుకెళ్లారు. 40 అడుగుల ఎత్తు 3 నుంచి 4 మీటర్ల వెడల్పైన గోడ ఈ నగరం చుట్టూ ఉంటుంది. అధునాతన షాపింగ్ కాంప్లెక్స్‌లు ఎప్పుడూ రద్దీగా ఉంటాయి. అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, అండర్‌గ్రౌండ్ కేబుల్ వ్యవస్థ ఉంది. ఇక్కడ 'వింటర్ ప్యాలెస్' అనే ప్రాంతం ఉంది. ఇక్కడ భూమిలోంచి వేడి నీరు బయటకు వస్తుంది. నాలుగు లక్షల జనాభా ఉన్న గిలిన్ నగరానికి ఏటా 20 లక్షల మంది టూరిస్టులు వస్తున్నారని అంచనా. క్సియాన్‌లో 'కేవ్స్' (గుహలు)లోకి తాజా గాలిని పంప్ చేస్తున్నారు. పర్యాటకరంగం పట్ల చైనా ప్రభుత్వం తీసుకుంటున్న శ్రద్ధకి ఇదే నిదర్శనం. మన దేశంలోని విశాఖ, అరకు సమీపంలోని బొర్రా గుహల లోపలికి వెళ్తే ఉక్కిరిబిక్కిరికావాల్సిందే.

షాంఘై.. వాణిజ్యపరంగా పెద్దఎత్తున అభివృద్ధి చెందిన నగరం. జనాభా దాదాపు 2 కోట్లు. ఏటా సుమారు 60 లక్షల టూరిస్టులు వస్తున్నట్టు అంచనా. ఉత్తర, దక్షిణ షాంఘైలను కలిపే టన్నెల్స్ నిర్మించారు. షాంఘై టవర్ ప్రపంచంలో అతి పెద్ద టవర్లలో మూడోది. ఏడు అంతస్తుల షాంఘై మార్ట్‌లో ఒక్కో ఫ్లోర్ వేల చదరపు అడుగులు ఉంటుంది. హాంకాంగ్ నగరం చైనా అధీనంలోకి వచ్చిన తరువాత మూడు అండర్ గ్రౌండ్ టన్నెల్స్ నిర్మించారు. హాంకాంగ్ ఎయిర్‌పోర్టు సముద్రం మధ్యలో ఉంటుంది. మెట్రో ట్రైన్లతో పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ వ్యవస్థ ఉంది.

చైనాలో అధికారిక భాష మాండ్రిన్. ఇంగ్లీషు మాట్లాడేవారి సంఖ్య బాగా తక్కువ. ఇప్పుడు ఇంగ్లీషుపై దృష్టిపెట్టారు. అతి తక్కువ సంఖ్యలో నిరుద్యోగులు ఉంటారు. మహిళలు అన్ని రంగాల్లోనూ పనిచేస్తారు. వ్యవసాయోత్పత్తులకు సరైన ధర వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. లంచం తీసుకోవడానికి ఉద్యోగులు భయపడతారు. అవినీతిపై ఎవరైనా ఫిర్యాదుచేస్తే, దానిపై వెంటనే విచారణ జరుగుతుంది. అవినీతి రుజువైతే కఠిన చర్యలు తీసుకుంటారు. చిన్నా, పెద్దా తేడా లేదు. సిఫార్సులు, ఒత్తిళ్లకు ఎక్కడా అవకాశం లేదు. తప్పు చేస్తే శిక్ష తప్పదు. ఇంగ్లీషు వైద్యం చాలా తక్కువగా కనిపిస్తుంది. సంప్రదాయ వైద్యంపైనే చైనీయులకు నమ్మకమెక్కువ. ఫుట్ మసాజ్ అన్ని చోట్లా కనిపిస్తుంది. చైనా ప్రజలు నిజాయితీగా ఉంటారు. మన దేశంపై అభిమానం చూపిస్తారు. టీవీల్లో అశ్లీల దృశ్యాలకు తావులేదు. ఇలాంటి జనచైనా సందర్శన మరువలేనిది. ☆

యాన్నెన్ తిన్‌స్క్వేర్ వద్ద రాఘువేంద్రరావు



ఇరాక్‌లో అమెరికా దురాగతాలపై 'ఆపరేషన్ ఫ్లాష్' నాటకం

శైలి

కళ విశ్వజనీయమైనది. మానవ జీవితంలో అంతర్భాగమైనది. అందుకే స్థలకాలాదుల పరిధులు దాటి సామూహిక దృష్టితోనే కాక అనుభూతి దృష్టితో సైతం అభివ్యక్తీకరించే అద్భుత శక్తి [illegible] కళకు ఉన్నాయి.

ఇటీవల బెంగాల్ ఇప్టా (ఇండియన్ పీపుల్ థియేటర్ అసోసియేషన్) కళాకారులు 'ఆపరేషన్ ప్లాష్' అనే నాటకాన్ని ప్రదర్శించారు. ఇతివృత్తం భారతదేశానికి సంబంధించినది కాదు. ఇరాక్‌లో అబూగ్రాయిబ్ జైలులో అమెరికా కసాయి సైన్యం ఇరాక్ ప్రజలపై పిశాచుల్లా జరిపిన చిత్రహింసలు, అత్యాచారాలకు సంబంధించిన ఘోరకలి దీని కథా వస్తువు. మొత్తం ప్రపంచమానవాళే నివ్వెరపోయే విధంగా పచ్చి దుర్మార్గం అక్కడ రాజ్యమేలింది. ఆ దేశ అమాయిక బీద ప్రజలపై ఒకవైపు యుద్ధోన్మాద దాడి, మరోవైపు ఈ అమానుష ఘాతుకం. వర్ణించడానికి భాషకూడా చాలదు. ఆ ఘాతుకం రేఖా మాత్రంగా వీడియో టేపుల ద్వారా వెలుగులోకి వచ్చింది. అమెరికన్ సామ్రాజ్యవాదాన్ని ప్రపంచన్యాయస్థానం బోనులో ముద్దాయిలాగా నిలబెట్టింది.

ఈ ఘటనలు ఆధారంగా నాటకం రూపొందింది. అమెరికన్ సైన్యంలో కల్నల్ సాప్‌మన్ అనే నరహంతక రాక్షసుడు ఒకడుంటాడు. యుద్ధరంగం నుండి అబూగ్రాయిబ్ జైలు ఇన్‌చార్జ్‌గా వచ్చాడు. ఇరాక్‌లో అమెరికా రాయబారి ఆదేశం ప్రకారం ఇది జరుగుతుంది. అబూగ్రాయిబ్ జైలులో 10,742 మంది ఖైదీలు ఉంటారు. వారిలో 8,500 మంది స్త్రీలే. ఇరాక్‌లో రసాయినక ఆయుధాలు లేవని, మున్ముందు కూడా ఆ ప్రమాదం ఉండబోదని తెలిపోతుంది. అయినా ఇరాక్‌లోని అమెరికా - బ్రిటన్‌ల సంకీర్ణ సైన్యం ప్రత్యేకంగా ఇరాక్ స్త్రీలను వెంటాడి పట్టుకుని జైళ్ళల్లో కుక్కుతుంటారు. వారిని శత్రుసైన్యపు యుద్ధ ఖైదీలుగా ముద్రవేస్తుంటాడు. జైలు అధికారి ఈ స్త్రీలపై చేసే రాక్షస కృత్యాలకు అంతుండదు. బట్టలూడ దీయించి నగ్నంగా బంధిస్తాడు. విచ్చలవిడిగా చంపేస్తాడు. దారుణమైన చిత్రహింసలు పెడతాడు. ఇవన్నీ వీడియో టేపుల్లో చిత్రిన్నా వికృతానందం అనుభవిస్తాడు. చివరకు క్రూరంగా చంపుతాడు.



అంతేగాక బాధిత స్త్రీల రక్తం నమూనాలు ఆయా చిత్రవధల నమయ సందర్భాలకనుగుణంగా సేకరించి వింత ప్రయోగాలు చేయడానికి పైకి పంపుతుంటాడు. కనీవినీ ఎరుగని ఈ హేయమైన చర్యకు ఎక్కడా సమాధానం దొరకదు. ఇందుకోసం ప్రతివారం అబూగ్రాయిబ్ జైలుకు రెండువేల డిస్పోజబుల్ సిరంజీలు వెళ్తుంటాయి. 10మి.లీ. లీటర్ల రక్తం నమూనాలు జైలునుండి ఎయిర్ ప్రూఫ్ బాక్స్‌ల ద్వారా విమానాలకు చేరుతుంటాయి.

"అవి ఎక్కడికి ఎందుకోనం చేరవేయబడుతున్నాయో నాకు అనవసరం. ఓ సైనికుడిగా పై అధికారుల ఆజ్ఞలు పాటించడమే నా విధి. యుద్ధం చేయడం, యుద్ధోన్మాదిగా శత్రుజనంపై మృత్యుక్రీడ ఆడుకోవడం నాకు సరదా" అనే విధంగా సాస్‌మన్ వాదిస్తాడు. సాస్‌మన్ దుర్మార్గాన్ని విచారించేందుకు కోర్ట్‌మార్షల్ జరుగుతుంది.

ఐక్యరాజ్యసమితి జెనీవా సదస్సుమేరకు జరిగే ఈ కోర్ట్‌మార్షల్‌కు న్యాయాధిపతిగా సమితి ప్రతినిధి ఫ్రెడరిక్ వ్యవహరిస్తాడు. మానవహక్కుల కమీషనర్ లాయర్‌గా నికోలస్‌టార్స్, ఇరాక్ జైలు ఖైదీలు తరుపున స్వచ్ఛందంగా వాదించడానికి ముందుకు వచ్చిన మేడమ్ అమల్‌స్వాది సత్య నిరూపణకు అహర్నిశలు శ్రమిస్తారు. ప్రతివాదిగా అమెరికా సైన్యం, గార్డ్స్ తరుపున వియత్నాం యుద్ధంలో ఆ దేశ ప్రజలపై చిత్రహింసలకు పాల్పడిన మెగాన్‌దేవిస్ ఉంటాడు.

రంగస్థలంపై వాద ప్రతివాదనలు చాలా పకడ్బందీగా నడుస్తుంటాయి. అంతర్లీనంగా అమెరికా సామ్రాజ్యవాద అమానవీయ యుద్ధోన్మాద కాంక్షను తేటతెల్లం చేస్తుంటాయి. చివరకు ఇరాక్ ప్రజల జీవితం ఛిద్రమవుతున్న తీరు సమీర్ పాత్రద్వారా వ్యక్తం అవుతుంది. ఆ పాత్రే ప్రధానసాక్ష్యం. నాటకానికి

సంకల్పం

ఆకాశం నీ హద్దైతే
అవకాశం నీదే నీదే
అసహనం వదిలేస్తే
అసమానం నీవే నీవే
విశ్వాసం నీ శ్వాసైతే విజయం నీవెంటే
సత్తువకు సంకల్పం తోడైతే సమస్తం వెన్నంటే
శ్రమైక స్ఫూర్తిని రగిలించి ముందుకురికితే
నిరుత్సాహం, నిరుత్తేజం గల్లంతే గల్లంతే

కులమత రక్కసి పీచమణచగా నిప్పులు
కురిపించెయ్
నయవంచకుల మెడలు విరచగా భళ్లున
గర్జించెయ్
కుళ్లును కడిగెయ్
కుట్రను తరిమెయ్
కుంభకోణాలపై అగ్నిగోళాలు రువ్వెయ్
అంటరాని హద్దుల సరిహద్దులు చెరిపెయ్
(ఆకాశం నీ హద్దైతే...)

- మురళీ కృష్ణపులిజాల

క్లూ పతాకసన్నివేశంలో సకల అత్యాచారాలకు, చిత్రహింసలకు బాధితురాలిగా ఓ నిర్జీవమైన పాత్రలో ఆ దేశంలో కూరగాయలు అమ్మే బీదయువతి సమీర్ ప్రేయసి ప్రవేశిస్తుంది. ఒక్కసారిగా రంగస్థలంతోపాటు మొత్తం ఆడిటోరియం అంతా మౌన ముద్రగా మారిపోతుంది. సమకాలీన ప్రపంచంలో జరుగుతున్న ఈ ఘోరకలిని ఆపాలనే కర్తవ్యంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలనే సందేశాన్ని నిశ్శబ్దంగానే అందిస్తుంది.

అందుకే స్వతహాగా నాటకరచయితైన ఆ రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ బుద్దదేవ్ దాస్‌గుప్తా నాటకాన్ని చూసి తాను నాటకంలో లీనమై పోయినట్టు చెప్పాడు. అమెరికా దురాగతాలు ఇలాంటి నాటకాలు ద్వారా ప్రజలకు తెలపాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పాడు. సంగ్రాంగుహ రచించిన ఈ నాటకానికి సముద్ర గుహ దర్శకత్వం వహించాడు. ★

శాంతి... క్రాంతి

శాంతి క్రాంతి ..
క్రాంతి శాంతి
సాధింపగ సోదరా
ఒక్కటయ్యి దిక్కులన్ని
పిక్కటిల్ల పాడరా... ॥శాంతి॥
హిందుస్తాన్ పాకిస్తాన్
ఇరుగు పొరుగె... కాదుకాదు
ఏక రక్త బంధువులం
ఏక రక్త బంధువులం
తరతరాల చరిత
తరచి చూడరా
నీ...నా నెత్తురు చెమటా
ఒకటేరా
ఈనాటికైన కళ్ళు
తెరచి కనరా
గత కాలపు పగల
సెగలు వీడరా.... ॥శాంతి॥
నిన్న మొన్న తెల్ల దొరలు
నిన్ను నన్ను కొల్ల గొట్టె
కొంపలార్పి గుల్లచేసె
కొంపలార్పి గుల్లచేసె
ఒక్కటయ్యి పోరగానె పోదరా
విద్వేషపు కావేషం పెంచెరా
విషనాగుల కోరలు విరజిమ్మెరా
మానవతను మంటలలో మాడ్చెరా ॥శాంతి॥

యుద్ధంపై యుద్ధాలను
నాల్గుసార్లు చేసినను
గెలుపోడులు ఎవరివాయె
గెలుపోడులు ఎవరివాయె
ఆయుధ వ్యాపారులు తెగబలిశెరా
అవినీతికి అవకాశం పెరిగెరా
అధిక ధరలు తడిసి మోపెడాయెరా
కూలినాలి జనులు కుమిలి చచ్చెరా
॥శాంతి॥
విడిపోయిన మాట నిజమె
వేరు కుటుంబాలు నిజమె
బలిసి గెలిచినోడు ఎవడు
బక్క చచ్చి నోడు ఎవడు
పంది కొక్కులిన పదేగ సోదరా
స్వేచ్ఛగానె సంచరించు చుండిరా
కాకి కదలకుండ గాను చేసెరా
ఆంక్షలు అడ్డంకు లెన్నొ పెంచెరా ॥శాంతి॥
జగతి కంత సూర్యుడొకడె
భగత్సింగు మనకొకడె
ఆజాదు అష్ఫఖుల్ల
ఫైజు కిషన్ చందరొకరె
ఇంక్విలాబు స్ఫూర్తి తిరిగి పొందరా
అన్నదమ్ములొక్కటేయని చాటరా
జూదగాళ్ల పావులింక కామురా
యుద్ధబూచి తరిమితరిమి కొట్టరా
శాంతి క్రాంతి .... శాంతి క్రాంతి

(భారత పాక్ పాలకులు ప్రజాధనంతో యుద్ధాన్ని కొనుక్కుతెచ్చుకోవటానికి నిరసనగా...)

- దివికుమార్

ADVOCATE

న్యాయసలహాలు

జి.ఎల్.నరసింహారావు, హైకోర్టు న్యాయవాది

మాకు న్యాయం జరుగుతుందా?

"జనచైతన్య" హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ తిరుపతి బ్రాంచ్‌లో 60వేలు కట్టాను. ఒక వెంచర్‌లో ప్లాటుకోసం ఆ డబ్బు కట్టి ఇప్పటికి 7 సం॥ గడిచింది. ఆ ఆఫీసు చుట్టూ ఎంత తిరిగినా, కనీసం సమాధానం చెప్పలేని స్థితిలో ఉన్నారు. అటు రిజిస్ట్రేషన్ చేయించరు. ఇటు కట్టిన డబ్బు వాపస్ ఇవ్వరు. ఏ పోస్ట్ ఆఫీస్‌లోనైనా వేసుంటే ఇప్పటికి రెట్టింపు అయ్యేది. మేము ఈ విషయంలో ఎవర్ని ఆశ్రయించాలి? మాకు ఎలా న్యాయం జరుగుతుంది.?

- ఎ.ఉషారాణి
తిరుపతి.

మీరు మీ జిల్లా కన్స్యూమర్ ఫోరంని ఆశ్రయించండి. మీకు తప్పక న్యాయం జరుగుతుంది. మీరుపడిన మానసిక క్షోభకు కూడా కొంత మరియు వడ్డీని కూడ క్లయిమ్ చేసి వేయండి. అన్ని రశీదులు, వారి బ్రోచర్ మొదలుగునవి అన్ని చూపించాల్సి ఉంటుంది. కన్స్యూమర్ ఫోరం ముందు అగు ఖర్చులు నామమాత్రమే.

భూమి లేదా నష్టపరిహారం

1987లో ప్రభుత్వం మా నాన్న గారి పేరు మీద ఒక ఎకరం పట్టా ఇచ్చారు. దానిని ఖమ్మం జిల్లా భూర్గంపాడు మండలం. భద్రాచలం సమీపంలో గల సారపాక గ్రామంలో బి.పి.ఎల్ పక్కనే ఈ పొలం వున్నది. ఈ (262) సర్వేగల పొలం బి.పి.ఎల్ ఫ్యాక్టరీ వారు ఆక్రమించారు. 1990 సం॥ అప్పటి ఎం.ఎల్.ఎ గారి వద్దకు మా నాన్నగారు వెళ్ళారు. ఎం.ఎల్.ఎ గారు పదివేలరూపాయలు అడిగి తీసుకొని ఉద్యోగం ఇప్పిస్తానని అన్నారు. కొన్ని రోజుల తరువాత ఆ ఎం.ఎల్.ఎ గారు, రెవెన్యూ అధికారి వాళ్ళిద్దరు కలిసి వేరే వ్యక్తి వద్ద లక్షరూపాయలు తీసుకొని అతనికి ఉద్యోగం ఇప్పించారు. ఆ విషయం తెలుసుకున్న మా నాన్నగారు కొత్తగూడెం లాయరుగారి వద్దకు వెళ్ళారు. అతను పదివేల రూపాయలు ఫీజు అడిగారు. మా నాన్నగారు ఐదువేల రూపాయలు ఇచ్చారు. కొన్ని రోజుల తరువాత బి.పి.ఎల్ యజమాని దగ్గర నుండి ఆ లాయరుగారు ఇంకా డబ్బులు లాగారు. మాకు అక్కడ కూడా న్యాయం జర్గలేదు. ఆ లాయరు గారు మేము ఎస్.టి. లంబాడి కులానికి చెందిన వారమని, భద్రాచలంలో మొబైల్ కోర్టు ఉన్నదని, అక్కడ లాయరుని కలిసి కేసు వేయమని చెప్పారు. భద్రాచలంలో లాయరు గారిని కలిశాము. ఆయన ఉద్యోగం ఇప్పిస్తానని పదివేలు ఫీజు అడిగారు. మా నాన్నగారు ఇస్తానని ఒప్పుకున్నారు. కేసు వేసారు. అప్పుడప్పుడు కోర్టుకు వెళ్తున్నారు. ఆ లాయరు గారు మా నాన్నగారి దగ్గర అప్పుడప్పుడు డబ్బులు వసులు జేస్తున్నారు. కాని కేసు మాత్రం ముందుకు సాగడం లేదు. అయితే ఈ లాయరు గారు కూడా మాకు అన్యాయం చేస్తున్నట్లు అనిపిస్తుంది. యాజమాన్యం ఈ లాయరు గారిని కొనేసిందేమో అనే అనుమానం వచ్చింది. మా వద్ద భూమి యొక్క వరిజినల్ పట్టా వున్నది. ఇప్పటికి దాదాపు నలభై వేల రూపాయలు అప్పులు అయినాయి. మాది చాలా బీద కుటుంబం. మాకు న్యాయం జరిగే విధంగా సలహా ఇవ్వగలరు.

రామదాసు
సారపాక, ఖమ్మంజిల్లా.

మీ ప్రశ్నను బట్టి, మీరు భూమికోసం, పోరాడుతున్నారా! ఉద్యోగంకోసం పోరాడుతున్నారా అనేది స్పష్టంగా లేదు. భూమికోసం అయితే కోర్టులో దావావేసి భూమికానీ, నష్టపరిహారం కాని పొందవచ్చును. ఉద్యోగం కోసమయితే వారు మీ భూమిని ఆక్రమించుకునేటప్పుడు ఏదైనా ఉద్యోగం ఇస్తామని హామి ఇచ్చారా? అనేది తెలుపలేదు. మీ తరుపున వాదించే న్యాయవాదిమీద ముందుగా నమ్మకముంచండి. ఎప్పటికప్పుడు న్యాయవాదిని కూడ మార్చకండి. తీర్పువచ్చేంతవరకు వేచి ఉండండి.

చేరిననాటి నుండి అర్హులు

గవర్నమెంట్ ఉద్యోగం చేస్తున్న ఆమెను 1989లో వివాహం చేసుకున్నాను. కాని ఆమె ఆనారోగ్య కారణంగా పెళ్లి అయిన కొద్ది రోజులకే మరణించింది. రూల్స్ ప్రకారం నేను సంవత్సరం లోపే ఆమె ఉద్యోగం ఇవ్వాల్సిందిగా కోరుతూ అధికారులకు దరఖాస్తు చేసుకున్నాను. దరఖాస్తు చేసే నాటికి ఉద్యోగానికి కావాల్సన అన్ని అర్హతలు ఉన్నట్లు అధికారులకు తెలియజేసినప్పటికీ నాకు ఉద్యోగం ఇవ్వకపోగా నా తర్వాత దరఖాస్తు (తండ్రి డ్యూటీలో ఉండి మరణిస్తే) చేసిన ఇద్దరికి 1994లో ఉద్యోగాలు ఇచ్చారు. ఇందుకు సంబంధించి ప్రొసీడింగ్ కాపీ నా దగ్గర ఉంది. అధికారులతో పోరాడిన తర్వాత ఎట్టకేలకు 2000 సం॥లో ఉద్యోగం ఇచ్చారు. నేను దరఖాస్తు చేసినప్పటినుంచి ఉద్యోగం వచ్చిన వరకు మధ్య పిరియడ్‌కు సంబంధించి కోర్టులో కేసు వేస్తే ఆ పిరియడ్‌లకు సర్వీస్ కలుస్తుందా? అలాగే మానిటరీ బెనిఫిట్స్ ఏవైనా ఉంటాయా? ఏ విధంగా చేయాలి దయచేసి సలహా ఇవ్వగలరు.

ఎన్. రాఘవేంద్రరావు
శ్రీకాకుళం.

మీరు సర్వీసులో చేరిన నాటి నుండి మీరు అర్హులు. ఆ మధ్యకాలం సర్వీసులో కలవదు. మీకు పిల్లలు ఉన్నారో లేదో తెలుపలేదు. ఆవిడ పెన్షన్ బెనిఫిట్స్ అన్ని మీరు మీ కుటుంబం పొందవచ్చును.

కారం కొబ్బరి బూరెలు

కావలసిన వస్తువులు:

బియ్యం పిండి	:	ఒక కప్పు
పచ్చి కొబ్బరి తురుము	:	ఒకటిన్నర కప్పు
తెల్ల నువ్వులు	:	పావు కప్పు
జీలకర్ర	:	రెండు స్పూన్లు
ఉప్పు	:	తగినంత
కారం	:	తగినంత

తయారుచేసే విధానం: ముందుగా బియ్యం పిండిని జల్లించుకోవాలి. తరువాత కొబ్బరి తురుమును, రాళ్ళు లేకుండా బాగుచేసుకున్న తెల్ల నువ్వులను, జీలకర్ర, ఉప్పు, కారం అన్నీ వేసి కలపాలి. దీనిని చిన్న చిన్న ఉండలుగా చేసుకొని పాలిథిన్ పేపరు మీద బూరెల మాదిరిగా చేసి కాగిన నూనెలో వేయాలి. ఇవి పొంగుతాయి. ఎర్రగా కాలిన తరువాత తీయాలి. ఈ వెరైటీ బూరెలు చాలా రుచిగా ఉంటాయి.

సేమ్యా దోసెలు

కావలసిన వస్తువులు:

సేమ్యా	:	ఒక కప్పు
బియ్యం పిండి	:	రెండు కప్పులు
ఉల్లిపాయ ముక్కలు	:	ఒక కప్పు
క్యారెట్ తురుము	:	ఒక కప్పు
ఎండు కొబ్బరి తురుము	:	అర కప్పు
మిర్చి	:	తగినంత
అల్లం	:	చిన్న ముక్క
కొత్తిమీర	:	ఒక కట్ట
కరివేపాకు	:	నాలుగు రెమ్మలు
ఉప్పు	:	తగినంత

తయారుచేసే విధానం: ముందుగా సేమ్యాను ఓ స్పూన్ నెయ్యి వేసి దోరగా వేయించాలి. వేగిన తరువాత కప్పు సేమ్యాకు కప్పు నీళ్ళు పోసి సన్నని సెగమీద ఐదు నిముషాలు మగ్గనివ్వాలి. బియ్యం పిండిని గరిట జారుగా కలిపి అందులో పైన చెప్పినవన్నీ కలపాలి. కొత్తిమీర, కరివేపాకు సన్నగా తరిగి వేసుకోవాలి. ఇందులోనే ఉడికించిన సేమ్యా కలపాలి. ఇప్పుడు పెనం కాలాక కొంచె నూనె వేసి దోసెను కొంచెం మందంగా వేయాలి. దీని మీద మూత పెట్టి సన్న సెగమీద కాలనివ్వాలి. రెండు వైపులా కాలిన తరువాత తీసేయాలి. ఇవి బన్నులాగా పొంగి చాలా రుచిగా ఉంటాయి. వీటిని వేడిమీద తింటే చాలా బాగుంటాయి.

పంపినవారు: గణేశుని స్వరాజ్యలక్ష్మి, గుంటూరు

విద్యార్థి, ఉద్యోగార్థుల సమాచార మార్గదర్శి

- ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్స్
- కొత్త కోర్సుల వివరాలు
- ఉద్యోగార్థులకు 'ఎంప్లాయ్‌మెంట్ ఆపార్చునిటీస్'
- 'కంప్యూటర్ ఛానెల్'లో ఐ.టి.న్యూస్
- విద్యావేత్త ఐఐటి రామయ్యగారి 'మాథ్స్ స్కిల్స్'
- పోటీ పరీక్షల మెటీరియల్, మోడల్ పేపర్స్
- కెరీర్ గైడెన్స్
- ప్రతివారం ఓ ప్రత్యేక సమాచారం
- 'వ్యక్తిత్వవికాసం'

దీపిక

చందాదారులుగా చేరండి
సమాచారం
మీ ముంగిట నిలుస్తుంది

ఇలా అందరికీ అవసరమైన సమాచారమందించే
ఏకైక విద్యా ఉద్యోగ వారపత్రిక

అమూల్యమైన సమాచారం అతి స్వల్పధరకే

దీపిక చందా వివరాలు

సంవత్సర చందా: ఏజెంటు ద్వారా రూ.150లు, పోస్టు ద్వారా రూ.160లు
అర్థసంవత్సర చందా : ఏజెంటు ద్వారా రు.80లు, పోస్టుద్వారా రూ.85లు
మీ అడ్రసు తెలుపుతూ చందాలను ఎం.ఓ./డి.డి. రూపంలో పంపించగలరు.

మా అడ్రసు : 1-1-298/4, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాద్. ఫోన్: 276645420, 27663761
మేనేజర్: 27673787, ఫ్యాక్స్: 2763921.
Website: www.prajasakti.com, e-mail: prajasakti@hotmail.com